ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

గుంటూరు జిల్లా వార్తలు
5
బుధవారం 5 ఫిబ్రవరి 2025



నమో నమః

రథసప్తమి సందర్భంగా రాజధాని గ్రామం వెంకటపాలెంలోని వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో స్వామి ఉత్సవ మూర్తుల ఊరేగింపు మంగళవారం కన్నుల పండువగా జరిగింది. భక్తులు గోవింద నామ స్మరణతో ఊరేగింపులో పాల్గొన్నారు.

ప్రభల పనులు ప్రారంభం

- ఊరంతా ఏకమై పోటాపోటీగా నిర్మాణం
- 90 అడుగులకు పైగా ఎత్తులో 20 వరకు కొండకు రాక

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ప్రభల పండుగగా పేరొందిన, కోటప్పకొండ తిరునాళ్లకు భారీ విద్యుత్ ప్రభల నిర్మాణ పనులు గ్రామాల్లో ప్రారంభమయ్యాయి. పల్లెల్లో పోటాపోటీగా ప్రభలను నిర్మిస్తున్నారు. 90 అడుగులకుపైగా ఎత్తులో ప్రభలు రూపుదిద్దుకుంటున్నాయి. తిరునాళ్ళకు 15 నుంచి 20 వరకు భారీ విద్యుత్ ప్రభలు తరలివస్తాయని అంచనా. గ్రామ ప్రతిష్ఠ కోసం అందంగా ప్రభలను నిర్మించడంలో పోటీ ఉంటుంది. ఊరంతా కలసి కట్టుగా ప్రభల పనుల్లో పాల్గొంటు న్నారు. ప్రభల నిర్మాణంలో గ్రామాలకు గ్రామాలు పోటీ పడ తాయి. ఈ ప్రభలలో పోస కూర్పు, మండపాలు, టిక్కీలు, విద్యుత్, బాల ప్రభలు ఉంటాయి. నరసరావుపేట మండలం లోని గురవాయపాలెం, ఉప్పలపాడు, కాకాని, చిలకలూరిపేట నియోజకవర్గం పురుషోత్తపట్నం, యడవల్లి, కోమటినేనివారి పాలెం, అవిశాయపాలెం, కమ్మవారిపాలెం, అప్పాపురం, గోవిందాపురం, మద్దిరాల, కావూరు, బొప్పూడి గ్రామాల్లో భారీ విద్యుత్ ప్రభల నిర్మాణం గ్రామస్తులు చేపట్టారు.



గురవాయపాలెంలో జరుగుతున్న ప్రభ పనులు

నాడు నేడుపై ఆడిట్

- పాఠశాలల్లో పనులపై ఆరా
- నిధుల వినియోగంపై అంతర్గత విచారణ
- ఆడిట్ తర్వాతే అభివృద్ధి పనులు పునః ప్రారంభం

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మారుస్తామని.. నాడు నేడు పేరుతో పాఠశాలలకు రంగులేశారు. హంగులద్దారు. తరగతి గదులను కూల్చి కొత్తగా నిర్మించారు.. అయితే ఆయా పనులపై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో గత వైసీపీ ప్రభుత్వంలో నాడు నేడు పేరిట జరిగిన పనులపై కూటమి ఆడిట్‌కు సిద్ధ వైంది.

అక్రమార్కులపై చర్యలు...

నాడు నేడు పనుల్లో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో చేసిన పనులపై అనేక అభ్యంతరాలు ఉన్నాయి. ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్స్ అనేక చోట్ల పనిచేయడం లేదు. కొన్ని చోట్ల వాటర్ ప్లాంట్స్ తీసుకువచ్చి పాఠశాలల్లో డంప్ చేశారు. ఇంత వరకు ఇన్‌స్టలేషన్ పూర్తికాలేదు. కొన్ని స్కూల్స్‌లో ఇంటరాక్టివ్ స్లాట్ బోర్డులు పనితీరు అస్తవ్యస్తంగా ఉంది. కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా పనిచేయడం లేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. మరుగుదొడ్ల నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేసిన కమోడ్స్ వాటర్ ట్యాంకులు, ట్యాపులు, టెయిల్స్ తదతర పనుల్ని పూర్తిస్థాయిలో ఆడిట్ చేయనున్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లను కూడా ఆడిట్ బృందాలు విచారించనున్నాయి. వాస్తవంగా పనులు తల్లిదండ్రుల కమిటీ పేరుతో నిర్వహించాలి. అయితే అనేక చోట్ల వైసీపీ నాయకులు బినామీలను కమిటీల్లో చేర్చి పనులు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా కొన్ని చోట్ల పనులు నాశిరకంగా ఉన్నాయి.

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పాఠశాలల్లో గతంలో చేసిన పనులపై అంతర్గత విచారణ చేపడుతున్నారు. ఇప్పటికే కొన్ని పాఠశాలల వివరాలు పూర్తిస్థాయిలో సేకరించి అక్కడ జరిగిన అభివృద్ధి పనులపై విచారణ ప్రారంభించినట్లు సమాచారం. నాడు నేడు పేరుతో రెండు విడతల్లో దాదాపు రూ.1000 కోట్లకుపైగా పనులు చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా నాడు నేడు పథకం పేరును మన బడి మన భవిష్యత్తు అని మార్చారు. అయితే పాఠశాలల్లో అభివృద్ధి పనుల పునః ప్రారంభం కాలేదు. ఇందుకు ప్రధాన కారణం గతంలో చేసిన పనులపై పూర్తిస్థాయిలో అడిట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడమేనని అధికారులు చెబుతున్నారు.

నిర్మాణాలు జాప్యంతో అనేక సమస్యలు

పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం తీసుకువచ్చిన నిర్మాణ సామగ్రి అనేక చోట్ల పాడైపోతోంది. ఇసుక, కంకర, డస్ట్ ఇప్పటికే అనేక స్కూల్స్‌లో మట్టిలో కలిసిపోయింది.




అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనం

సిమెంట్‌కు రక్షణ లేకపోడంతో గడ్డకట్టి ఉపయోగించడానికి వీలులేకుండా తయారైంది. ఇక శానిటరీ, ప్లంబింగ్, విద్యుత్ పరికరాలు పాఠశాలల్లోని తరగతి గదుల్లో పేరుకుపోయి ఉన్నాయి. కొన్ని ఇప్పటికే ధ్వంసం కాగా, మరి కొన్ని కొన్ని దొంగలపాలైనట్లు ఆరోపణలున్నాయి. ఫలితంగా రూ.కోట్ల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరు చందంగా మారిందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. అనేక స్కూల్స్‌లో ఇప్పటికి వాటర్‌ప్లాంట్స్ ఇన్‌స్టలేషన్ పూర్తి అయినా వినియోగంలోకి రాలేదు. ఈ పరిస్థితుల్లో ఆయా పనులపై పూర్తిస్థాయిలో ఆడిట్ నిర్వహించిన తర్వాతే పునః ప్రారంభించాలని యోచిస్తున్నారు.

కౌలు రుణాలు.. తీసికట్టు

- వార్షిక పద్దులో ఘనంగా లక్ష్యాలు
- అరకొరగానే బ్యాంకుల నుంచి రుణాలు





కౌలు రైతుల కష్టాలు తీరుస్తాం.. రుణాలు అందిస్తాం.. అప్పుల ఊబి నుంచి గట్టెక్కిస్తాం.. అని అటు అధికారులు, ఇటు పాలకుల హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఈ ఏడాది బ్యాంకుల నుంచి కౌలు రైతులకు అందిన రుణాలే ఇందుకు సాక్ష్యాలుగా దర్శనమిస్తున్నాయి. వార్షిక పద్దులో 95 శాతం లక్ష్యాలు సాధించినట్లు అటు అధికారులు, ఇటు బ్యాంకర్లు ప్రకటిస్తున్నాయి. అయితే అందు లో కౌలు రైతుల వాటా చూస్తే తీసికట్టుగా ఉంది. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తొలినాళ్లలో ప్రకటించిన వార్షిక పద్దులో మెజార్టీ వాటాపై భారీగా ఆశలు పెట్టు కోగా కౌలురైతులకు నిరాశే ఎదురైంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురయ్యామని కూటమి ప్రభుత్వంలో పరిస్థితిలో మార్పు రాలేదనే ఆవేదన కౌలు రైతుల్లో నెలకొంది. రుణాల విషయంలో ఎప్పుడూ చెప్పే సాకులతో అధికారులు సరిపెడుతున్నారు. ప్రభుత్వం మారినా కౌలు రైతుల పరిస్థితిలో మార్పు లేదనడానికి అధికారులు ప్రకటించిన గణాంకాలే సంకేతంగా ఉన్నాయి. అంతిమంగా కౌలు రైతులు అధిక వడ్డీకి అప్పులు తెచ్చి సేద్యం చేసి అప్పుల పాలవుతున్నారు.

- సాకులతో యథావిధిగా సరిపెట్టిన అధికారులు
- సీసీఆర్‌సీ కార్డులున్నా బ్యాంకర్ల నుంచి చిన్నచూపు
- అధిక వడ్డీలతో అప్పుల పాలైన కౌలు రైతులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ప్రకటించిన వేల కోట్ల రుణ పద్దులో కౌలు రైతులను ఉదారంగా ఆదుకుంటామనే హామీలు గుప్పించారు. దీంతో రుణాల విషయంలో తమకు న్యాయం జరుగుతుందని కౌలు రైతులు గంపెడాశలు పెట్టుకున్నారు. గత ప్రభుత్వంలో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా కౌలు రైతులకు ఆర్థిక సంవత్సరంలో అందించిన రుణాలు అంతా కలిపి రూ.50 కోట్లకు మించలేదు. కూటమి ప్రభుత్వంలో అయినా వార్షిక పద్దులో తమ వాటా గణనీయంగా పెరుగుతుందని ఆశించారు. మార్చి 31తో ఆర్థిక సంవత్సరం ముగియనుండగా వార్షిక రుణ పద్దులో వందశాతం లక్ష్యాలను చేరుకున్నట్లు బ్యాంకులు ఘనంగా ప్రకటిస్తాయి. అయితే వీటిలో కౌలు రైతుల వాటా ఎంతంటే ఈ ఏడాది కూడా బేలచూపులు చూడాల్సిన పరిస్థితే ఉంది. ప్రారంభంలో చెప్పినట్లు రుణాలలో కౌలు రైతులకు కేటాయించిన శాతం మేరకు వారికి ప్రయోజనం చేకూరలేదు.

వేల కోట్ల వార్షిక పద్దు.. అయినా నిరాశే..

ప్రతి ఏడాది ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి వార్షిక రుణ పద్దును అధికారులు ప్రకటిస్తారు. ఇందులో మెజారిటీ వాటా సేద్యానికే దక్కుతుంది. కానీ ఆ రుణ ఫలాలు అందుకోవడంలో కౌలు రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఎక్కువ శాతం సర్దుబాటులే తప్ప రైతుల చేతికి వచ్చే రుణాల శాతం బహుస్వల్పం అని గణాంకాలు ధ్రువీకరిస్తున్నాయి. బాపట్ల జిల్లాలో వ్యవసాయ అనుబంధ రుణాలకు రూ.10,053 కోట్ల ఇవ్వనున్నట్లు వార్షిక పద్దులో తెలిపారు. ఇందులో పంట రుణాల వాటా రూ.6,321 కోట్లను నిర్దేశించగా ఇప్పటికి రూ.5,800 కోట్లు అందించారు. గుంటూరు జిల్లాలో వ్యవసాయానుబంధ రంగాల వాటాగా రూ.13,613 కోట్లను ప్రకటించగా, పంట రుణాలకు రూ.8,560 కోట్లు కేటాయించారు. పల్నాడు జిల్లాలో రూ.13,210 కోట్లుగా పేర్కొనగా, పంట రుణాలు (మిగతా 6వ పేజీలో)

సీసీఆర్‌సీ కార్డులు ఘనంగా జారీ..

వైసీపీ ఐదేళ్ల పాలనతో పోలిస్తే సీసీఆర్‌సీ(క్రాప్ కల్టివేటర్స్ రైట్ కార్డ్)ల జారీ విషయంలో ఈ ఆర్థిక సంవత్సరంలో పురోగతి ఉంది. గతంతో పోలిస్తే దాదాపు రెట్టింపు కార్డులను కౌలు రైతులకు అందించారు. బాపట్ల జిల్లాలో 1,06,300 సీసీఆర్‌సీ పత్రాలు అందించాలనే లక్ష్యాన్ని నిర్దేశించగా 95 శాతం చేరుకున్నారు. గుంటూరు జిల్లాలో 46,800, పల్నాడు జిల్లాలో 68,000 కార్డులకు 90 శాతం లక్ష్యాలను చేరుకోగలిగారు. ఈ కార్డులు జారీ చేసిన వారి సంఖ్యలో సగం మందికి అయినా రుణాలు అందించాలనే లక్ష్యాన్ని ఆర్థిక సంవత్సరం ఆరంభంలో ప్రభుత్వం పెట్టుకుంది. కానీ ముగింపుకొచ్చేసరికి రుణాలు అందుకున్న వారి గణాంకాలు మరీ దిగదుడుపుగా ఉన్నాయి.



రూ.520 కోట్లకు రూ.100 కోట్లే..

ఈ ఏడాది ఆరంభంలో వార్షిక పద్దు ప్రకటనకు.. ఇప్పటి వరకు కౌలు రైతులకు అందించిన రుణాల గణాంకాలను పరిశీలిస్తే ఎంత తీసికట్టుగా ఉన్నాయో అర్థమవుతుంది. బాపట్ల జిల్లాలో రూ.200 కోట్లు, గుంటూరు జిల్లాలో రూ.170 కోట్లు, పల్నాడు జిల్లాలో రూ.150 కోట్ల రుణాలను కౌలు రైతులకు అందించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం పెట్టింది. కానీ బాపట్ల జిల్లాలో రూ.40 కోట్లు, గుంటూరు జిల్లాలో రూ.32 కోట్లు, పల్నాడు జిల్లాలో రూ.28 కోట్లకే పరిమితమైంది. ఈ స్వల్ప మొత్తాలలో కూడా ఒక్క సీసీఆర్‌సీ కార్డులే కాకుండా జేఎల్‌జీ, రైతుమిత్ర గ్రూపులు కలిసి ఉండడం కౌలు రైతులపై ఉన్న శీతకన్నుకు అద్దం పడుతోంది.

గంజాయి రహిత జిల్లాగా.. గుంటూరు

- మార్చి 31కి 5వేల నిఘా కెమేరాల ఏర్పాటు
- స్టేషన్లలో సిబ్బంది కొరతను త్వరలో అధిగమిస్తాం
- దుగ్గిరాల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ సతీష్‌కుమార్



శివాలయం సెంటర్లో ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలను పరిశీలిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

దుగ్గిరాల, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దాలనే ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. దుగ్గిరాల పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఎస్పీ సందర్శించారు. నేరాల నియంత్రణకు గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలను ఎస్పీ పరిశీలించారు. సిబ్బందితో సమావేశమై పలుసూచనలు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. గంజాయి కేసులను ఛేదించేందుకు దుగ్గిరాల మండలంలో ప్రత్యేకంగా డెకాయి ఆపరేషన్‌తో తొమ్మిది మందిని అరెస్టు చేశామన్నారు. గడచిన ఆరునెలల్లో గంజాయి సరఫరా చాలా వరకూ తగ్గించగలిగామని, ఒరిస్సా నుంచి గంజాయి తీసుకువస్తున్నట్లు గుర్తించామన్నారు. ప్రైవేటు కళాశాలలు, హైస్కూల్ స్థాయిలో విద్యార్థులు గంజాయికి ప్రభావితమవుతున్నట్లు గుర్తించామన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే గంజాయి కేసులు తగ్గాయన్నారు. లక్ష్యం పెట్టుకుని పూర్తిగా నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడం ఒక్క పోలీసుశాఖతో మాత్రమే జరిగేది కాదన్నారు. తెనాలి-విజయవాడ రోడ్డు ట్రాఫిక్ అనుగుణంగా లేకపోవడంతో రేవేంద్రపాడు, దుగ్గిరాల తదితర ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. మార్చి 31లోగా జిల్లా వ్యాప్తంగా 5వేల సీసీ కెమేరాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇప్పటికే 1300 నిఘా కెమేరాలను ఏర్పాటు చేశామన్నారు. రాజధాని ప్రాంతంలో ఉండటంతో తరచూ బందోబస్తుకు అధికారులు సైతం వెళ్లాల్సి వస్తోందన్నారు. సిబ్బంది కొరతను త్వరలో అధిగమిస్తామని చెప్పారు. ఇప్పటికే పదివేలమందికి దేహదారుఢ్య పరీక్షలు జరిగాయని, 4 వేల మంది ఎంపికయ్యారన్నారు. దుగ్గిరాల, మంగళగిరి, తుళ్లూరు మండలాల్లోనూ సిబ్బంది సమస్య ఉందని తెలిపారు. భవిష్యత్‌లో అన్ని స్టేషన్‌లో సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. మంగళగిరి రూరల్ సీఐ వై. శ్రీనివాసరావు, ఎస్ఐ ఎస్. వెంకటరవి తదితరులు ఎస్పీ వెంట ఉన్నారు.

పింఛన్ల వడపోత

- వైసీపీ హయాంలో అడ్డగోలుగా మంజూరు

- మూడోదశ పరిశీలనలో దివ్యాంగ పింఛన్లపై ప్రభుత్వం ఆరా
- నలుగురు సభ్యుల వైద్య బృందాలతో వైద్య పరీక్షలు
- గుంటూరు, తెనాలిలో నేటి నుంచి ప్రారంభం



గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్లలో అక్రమాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టింది. కేవలం తమ వారు అనే కారణంతో వైసీపీ నేతలు గత ఐదేళ్లలో ఇష్టారాజ్యంగా పింఛన్లు మంజూరుతో అది ప్రస్తుత ప్రభుత్వంపై మోయలేని భారంగా పరిణమించింది. దీనికి తోడు పంపిణీకి వెళ్లిన ప్రజా ప్రతినిధులకు అనర్హులు ఎదురై దర్జాగా పింఛన్లు తీసుకుంటుండడం వారికి షాకిచ్చింది. సామాన్యుడు మొదలు ఎమ్మెల్యే వరకూ అందరూ అక్రమ పింఛనుదారులపై ప్రభుత్వానికి ఫిర్యాదులు చేశారు. దీంతో ప్రభుత్వం పింఛన్ల వడపోతకు శ్రీకారం చుట్టింది. వైసీపీ హయాంలో అత్యధికంగా దుర్వినియోగం అయినది దివ్యాంగ పింఛన్లేనన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో దివ్యాంగ పింఛన్లలో అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించింది. ఇప్పటికే రెండు దశల్లో తనిఖీలు నిర్వహించిన ప్రభుత్వం మూడో దశలో దివ్యాంగ పింఛన్లపై ఆరా తీస్తోంది. తొలి దశలో భాగంగా ప్రతి జిల్లాలో ఒక సచివాలయాన్ని ప్రామాణికంగా తీసుకుని పింఛనుదారుల అర్హతలను పరిశీలించింది. ఈ క్రమంలో జిల్లాలోని వేజెండ్లలోని సచివాలయంలో తనిఖీలు నిర్వహించారు. రెండో దశ కింద కింద టేడాది డిసెంబరులో రూ.15 వేలు పింఛను తీసుకుంటున్న లబ్దిదారుల అర్హతలపై ఆరా తీశారు. నలుగురు వైద్యుల బృందం ఇంటింటికీ తిరిగి జిల్లాలోని 702 మంది పింఛనుదారుల అర్హతలను పరిశీలించింది. వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అర్హతలను తేల్చారు. మరో రెండు రోజుల్లో వారిలో అర్హులు ఎవరన్నది తేలనున్నది. కాగా ఇప్పుడు దివ్యాంగ పింఛన్లపై ప్రభుత్వం ఆరా తీస్తోంది.

80 వేలకు పైగా దివ్యాంగ పింఛన్లు

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో మొత్తం 7 లక్షల 53వేల 830 పింఛన్లు ఉండగా వారిలో 80 వేల మందికిపైగా దివ్యాంగ పింఛనుదారులు ఉన్నారని అధికారులు చెబుతున్నారు. గతంలో ఈ సంఖ్య పరిమితంగా ఉండగా వైసీపీ పాలనలో అమాంతం పెరిగిందన్న ఆరోపణలున్నాయి. తొలి విడతగా అనుమానితులకు నోటీసులు అందజేసి వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ప్రస్తుతం గుంటూరు, తెనాలిలో నాలుగు వైద్య బృందాలు వైద్య పరీక్షలు నిర్వహించనున్నాయి. ఒక్కో బృందంలో ఒక ఎముకల, మానసిక, ఈఎన్‌టీ, కంటి వైద్య నిపుణులు ఉంటారు. గుంటూరులోని జీజీహెచ్, తెనాలిలోని ఏరియా ఆసుపత్రిలో బుధవారం నుంచి క్యాంపులు ఏర్పాటు చేశారు. ఈ వైద్యుల బృందాలు వారంలో మూడు రోజులు దివ్యాంగ పింఛనుదారులకు వైద్య పరీక్షలు నిర్వహించి అర్హతలను నిర్ధారిస్తాయి. ఒక్కో బృందం రోజుకు 25 మంది చొప్పున నాలుగు బృందాలు వంద మందికి ప్రతి రోజూ పరీక్షలు నిర్వహిస్తాయి. వైద్య పరీక్షలకు రావాల్సినవారికి ముందురోజు నోటీసులు జారీ చేస్తారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు విస్తృత ఏర్పాట్లు
- 483 పోలింగ్ కేంద్రాలను ఈసీకి ప్రతిపాదించాం
- ఒక్కో పోలింగ్ బూత్‌కు ఐదుగురు సిబ్బందికి డ్యూటీలు
- 'ఆంధ్రజ్యోతి'తో కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఆర్‌వో నాగలక్ష్మి

8

రూ.16.95 లక్షల విలువైన 17 బైకులు స్వాధీనం : ముగ్గురి అరెస్టు

6



రైల్ వికాస్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్ఎం రామకృష్ణ, ఏడీఆర్ఎం, సీనియర్ డీఈఈ తదితరులు

ఏడాది ఆఖరుకు వంద శాతం రైలుమార్గాల విద్యుద్దీకరణ

● డీఆర్ఎం ఎం రామకృష్ణ

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో 96 శాతం రైలు మార్గాల విద్యుద్దీకరణ పూర్తి అయిందని, ఈ సంవత్సరం ఆఖరుకు 100 శాతం పూర్తి చేస్తామని డీఆర్ఎం ఎం రామకృష్ణ అన్నారు. భారతీయ రైల్వేలో ఎలక్ట్రిక్ ట్రాక్షన్ అమలులోకి వచ్చి వందేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక పట్టాభిపురంలోని రైల్‌వికాస్ భవన్‌లో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డీఆర్ఎం మాట్లాడుతూ 1925 ఫిబ్రవరి నెల 3 న తొలి ఎలక్ట్రిక్ లోకో రైలు బొంబాయి నుంచి కుర్లా వరకు నడిచిందన్నారు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా కార్యక్రమాలను రైల్వే శాఖ నిర్వహిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం సైమన్, గతిశక్తి సీపీఎం మనోహర్‌రెడ్డి, సీనియర్ డీఈఈ (ట్రాక్షన్) పీ రవితేజ, సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్, డీసీఎం కమలాకర్‌బాబు పాల్గొన్నారు.

బైబిల్ మిషన్ స్త్రీల సభల కన్వీనర్ ప్రమీలా సెల్వరాజ్ మృతి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆనంద్ బాబు, మ్యాని, శామ్యూల్ కిరణ్ తదితరులు. ఇన్‌సెట్‌లో ప్రమీల సెల్వరాజ్ (ఫైల్)

పెదకాకాని, ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): బైబిల్ మిషన్ స్త్రీల సభల కన్వీనర్, రెండో శనివారం ఉపవాస ప్రార్థన నిర్వాహకురాలు డాక్టర్ జె. ప్రమీలా సెల్వరాజ్ మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడు తున్న ఆమె, గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సోమవారం ఆమె తుదిశ్వాస విడిచారు. భక్తుల సందర్శనార్థం ప్రమీలాసెల్వరాజ్ పార్థివదేహాన్ని కాకాని స్వస్థతశాలకు తరలించారు. మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల ఇమ్మానుయేలు నివాళులర్పించారు. ఈ నెల 7న ఉదయం 10 గంటలకు జ్ఞాపకార్థ కూటమి జరుగుతుందని బైబిల్ మిషన్ అధికారులు తెలిపారు.

రూ.16.95 లక్షల విలువైన 17 బైకులు స్వాధీనం

● ముగ్గురు ద్విచక్ర వాహనచోరుల అరెస్టు
● నిందితుల్లో వినుకొండకు చెందిన మహిళ
● అడిషనల్ ఎస్పీ ఏటీవీ రవికుమార్



నిందితులు, స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలతో ఏఎస్పీ రవికుమార్, డీఎస్పీ మురళీకృష్ణ

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి పరి సర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను అపహరిస్తున్న ముఠాను మంగళ గిరి పట్టణ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. మంగళగిరి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఏటీవీ రవికుమార్ నిందితుల వివరాలు వెల్లడించారు. గుంటూరులోని గుజ్జనగుండ్ల సెంటరుకు చెందిన నిసనం సతీశ్, స్వర్ణ భారతీనగర్‌కు చెందిన పేర్ల వినోద్, విను కొండ ఫైర్‌స్టేషన్ బజారుకు చెందిన షేక్ గౌస్యలు ముఠాగా ఏర్ప డ్డారు. మంగళగిరి పట్టణం, మండలం, తాడేపల్లి, విజయవాడ పరి సర ప్రాంతాల్లో సంచరిస్తూ ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్నారు. గౌస్య ప్రస్తుతం సతీశ్‌తో సహజీవనం చేస్తూ బైకు చోరీలకు పాల్పడు తోంది. సతీశ్, గౌస్యలు ఒక మోటారు సైకిల్‌పై వచ్చి అర్ధరాత్రి దాటిన తరువాత తమ వాహనాన్ని ఓ చోట నిలిపి వుంచి చోరీ చేయదలచుకున్న మోటార్ సైకిల్‌ను మారు తాళం ద్వారా స్టార్ట్ చేసి ఉడాయిస్తుంటారు. మర్నాడు వచ్చి ఎవరికీ అనుమానం రాకుండా తమ వాహనాన్ని తీసుకు వెళుతుంటారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరి జ్ఞానం సహకారంతో మంగళవారం ఉదయం ముగ్గురు నిందితులు కాజ టోల్ ప్లాజా సమీపంలో వున్నట్టు గుర్తించి అదుపులోకి తీసు కున్నారు. నిందితులను విచారణ చేయగా గుంటూరు జిల్లా పరిధిలో 16 బైకులు, విజయవాడ కృష్ణలంక ప్రాంతంలో ఒక బైకు దొంగిలించి నట్టు తేలింది. స్వాధీనం చేసుకున్న బైకుల విలువ సుమారు రూ.16 లక్షల 95 వేలు వుంటుందని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హ్యాండిల్ లాక్‌తోపాటు వీల్ లాక్ కూడా వేసు కోవాలని, సాధ్యమైనంత వరకు సీసీ కెమెరాల పర్యవేక్షణలో వాహనాలను పార్కింగ్ చేయాలని, వీలైతే బైకులకు జీపీఎస్ పరికరాన్ని అమర్చుకోవాలని రవికుమార్ సూచించారు. మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, తాడేపల్లిలో ఇప్పటికే కార్డెన్ సెర్చ్ నిర్వహించామని, మంగళగిరిలో కూడా గంజాయి ప్రభావిత ప్రాంతాల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. నిందితులు నేర ప్రవృత్తిని వీడకుంటే పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం గుంటూరు జిల్లాలో మొత్తం 19 మందిపైన, మంగళగిరిలో ఇద్దరిపైన పీడీ యాక్టులు నమోదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో నార్త్ సబ్‌డివిజన్ డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ, పట్టణ, రూరల్ సీఐలు డి.వినోద్ కుమార్, వై.శ్రీనివాస రావు, పట్టణ ఎస్ఐ బి.రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

టీడీపీ స్థలం ఆక్రమణ కేసులో నిందితుల అరెస్టు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు

బాపట్ల,ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం రిజిస్ట్రేషన్ చేసిన స్థలాన్ని నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసిన ఘటనలో నిందితులను బాపట్ల పట్టణ పోలీసులు అరెస్టు చేశారు.బాపట్ల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ రామాంజనేయులు మంగళవారం విలే కరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసు వివరాలు వెల్లడించారు. డీఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని శ్రీనివాస్‌నగర్‌లో సర్వే నంబరు 969-1లో 9 1/2 సెంట్ల స్థలంలో టీడీపీ కార్యాలయ నిర్మాణం కోసం తెలుగుదేశంపార్టీ అభిమాని మువ్వా సుబ్బారావు తనయుడు హరీష్ విరాళంగా నారా చంద్రబాబు నాయుడు పేరుతో 2000 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేశారన్నారు. అయితే, 2010 సంవత్సరంలో ఆ భూమిని బాపట్ల పట్టణం వెంగళ్‌విహార్‌కు చెందిన మార్పు నిర్మలాదేవి ఆమె కుమారుడు మార్పు సతీష్‌కు నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేశారన్నారు. ఈ విషయంలో అప్పటి తహసీల్దార్ సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. కొంతకాలం తర్వాత మళ్లీ నకిలీ పత్రాలను ఒరిజనల్ పత్రాలుగా చూపించి పలు దఫాలుగా 7సార్లు అక్రమ రిజిస్ట్రేషన్ చేసినట్లు చెప్పారు. ఈ విషయంపై తెలుగుదేశంపార్టీ పట్టణాధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నకిలీ పత్రాలతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన 9 మందిని గుర్తించామన్నారు. వీరిలో కారుమూరి సత్యవేదం, బుడ్డి శ్రీనివాసరావు, నక్కల శ్రీనివాసులు, నక్కల లలిత, కోట శివారెడ్డి, ఉప్పాల కోటేశ్వరరావు, నక్కల సత్తార్‌రెడ్డి, నందనం నరసింహారావులను అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితుల ఉన్న అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా భూములు స్వాధీనం చేసుకుంటే చర్యలు తప్పవని, స్థలం విషయాలలో ఎవరైనా భయపెడుతుంటే పోలీసులను సంప్రదిస్తే, విచారణ చేసి న్యాయం చేస్తామని తెలిపారు. సమా వేశంలో పట్టణ ఎస్ఐలు విజయ్‌కుమార్, చంద్రావతి పాల్గొన్నారు.

'విజ్ఞాన్' విద్యార్థినికి తైక్వాండోలో బంగారు పతకం



విద్యార్థిని ఆర్ కళా జ్యోత్స్నను అభినందిస్తున్న విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో మేఘన, వైస్‌చాన్స్‌లర్ నాగభూషణ్ తదితరులు

గుంటూరు (విద్య) ఫిబ్రవరి 4 (ఆంధ్ర జ్యోతి) : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థినికి తైక్వాండోలో జాతీయ స్థాయి బంగారు పతకం సాధించిందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో రెండో సంవత్స రం సీఎస్ఈ చదువుతున్న విద్యార్థిని ఆర్ కళాజ్యోత్స్న ఈ పతకం సాధించినట్లు చెప్పారు. తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసి యేషన్ హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన 40వ జాతీయ సీనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్ 2024-25లో ఆమె పాల్గొన్నట్లు తెలిపారు. ఫైనల్లో కర్ణాటక రాష్ట్రం తరఫున పాల్గొన్న విద్యార్థినిపై మొదటి రౌండ్‌లో బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాజ్యోత్స్నను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ అభినందించారు.

బాపట్ల ఫార్మసీ కళాశాల బృందానికి ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ పేటెంట్ గ్రాంట్



గ్రాంట్ పొందిన అధ్యాపకురాలు సుకన్య

బాపట్లరూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు మానం సుకన్య, వారి పరిశోధన బృందం ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ పేటెంట్ గ్రాంట్ పొందారని ప్రిన్సిపాల్ డాక్టర్ టిఇజికె. మూర్తి తెలిపారు. 'లిపోసోమల్ ఫార్ములేషన్ యూసింగ్ లిపోయిక్ యాసిడ్ ఫర్ టార్గెటెడ్ డెలివరి ఆఫ్ యాంటీఆక్సిడాంట్స్' అనే అంశానికి సంబంధించి జర్మన్ పేటెంట్ గ్రాంట్ లభించినందుకు ఆమెకు అభినందనలు తెలిపారు. సుకన్య మాట్లాడుతూ తన పీహెచ్‌డీ గైడ్ విద్యాధార, ప్రిన్సిపాల్ గోపాలకృష్ణమూర్తి విలువైన సలహాలు, సూచనలు,ప్రోత్సాహంతో పరిశోధనలలో మెరుగ్గా రాణించగలుగుతున్నట్లు చెప్పారు. తన పరిశోధనలలో భాగంగా ఇటీవల వీవీఐపీఎస్, గుడ్లవల్లేరు కాలేజీలో జరిగిన జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌లో 'ఇంపాక్ట్ ఆఫ్ ఫెనుగ్రీక్ ఆయిల్ ఆన్ సిటాగ్లిప్టిన్ ఫార్మా కోకినేటిక్ అండ్ ఫార్మాకోడైనమిక్ ప్రొఫెయిల్-ఎ కంప్యూటేషనల్ డాకింగ్ స్టడీ-2 కో-రిలేట్ బ్లడ్ గ్లూకోజ్ లెవెల్' అంశంపై ఓరల్ ప్రజంటేషన్ విభాగంలో ద్వితీయ బహుమతి పొందినట్లు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	123,132,142
చికెన్ విత్ స్కిన్	230.00
చికెన్ స్కిన్ లెస్	240.00

1,13,256 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 1,17, 126 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 1, 13,256 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 77,914 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	9000	13800	334	--	--
నెంబరు. 5	11000	12500	నెంబరు.5	--	--
273	10700	11000	273	--	--
341	10000	15500	341	--	--
4884	9700	12000	4884	--	--
సూపర్ 10	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	13800	తేజ	10500	11000
బ్యాడిగి	10000	12500	బ్యాడిగి	10000	12000
దేవనూరు డీలక్స్	10000	12500	దేవనూరు డీలక్స్	--	--
తెల్లకాయలు	--	--	తెల్లకాయలు	--	--

కౌలు రుణాలు..తీసికట్టు

(5వ పేజీ తరువాయి)

రూ.8,306 కోట్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్యాలలో ఇప్పటికే 90 శాతం చేరుకున్నట్లు బ్యాంకర్లు చెబుతున్నారు. మార్చి 31తో ఆర్థిక సంవత్సరం ముగియబోతున్నందున అప్పటికి వంద శాతం లక్ష్యాలను చేరుకుంటామనే ధీమాను బ్యాంకర్లు వ్యక్తం చేస్తు న్నాయి. ఇన్ని వేల కోట్ల పద్దులో కౌలు రైతులకు దక్కిన వాటా పరి శీలిస్తే విస్తుపోవాల్సిందే.

ప్రణాళికా లోపం.. నిబంధనల శాపం

సీసీఆర్‌సీ కార్డుల కాల వ్యవధి పదకొండు నెలలే. వీటి జారీని మే నుంచి ఏప్రిల్ వరకు మాత్రమే ఇస్తారు. ఇవి కౌలు రైతులకు అందేసరికే జూలై, ఆగస్టు నెలలు వస్తున్నాయి. అప్పటికే ఇచ్చిన వ్యవధిలో రెండు నెలలు గడిచిపోతుంది. బ్యాంకర్లు పెట్టే నిబంధనలకు అటువైపు కన్నెత్తి చూడాలంటేనే రైతులు భయపడాల్సిన పరిస్థితి. ఇక భూ యజమానులకు అవగాహన లేక కౌలు చేసుకునే రైతులకు రుణాలు అందించడానికి సుముఖత వ్యక్తం చేయడంలేదు. పైగా వారే రుణాలు తీసుకోవడం కూడా కౌలు రైతులకు ప్రతిబంధకంగా మారు తోంది. ఇదేకాకుండా ఏటేటా కౌలు చేసుకునే రైతులు మారుతుండ డంతో వారు కట్టకపోతే ఆ మొత్తం తమ నెత్తిన పడుతుందనే భయంతో యజమానులు వెనుకంజ వేస్తున్నారు.

ఇవేకాకుండా అధి కారుల వైపు నుంచి రైతులను ఆదుకోవాలనే చిత్తశుద్ధి కొరవడింది. ఆర్థిక సంవత్సరం ముగింపులో హడావిడిగా భూ యజమానులకు అవ గాహన సదస్సులు నిర్వహించడం లాంటి మొక్కుబడి కార్యక్రమాలతో సరిపెడుతున్నారు. నిజానికి సేద్యం రుణ పద్దులో పదిశాతం కౌలు రైతుల వాటాగా ఉండాలనే డిమాండ్‌ను రైతు సంఘాలు ఎప్పటి నుంచో చేస్తున్నాయి. కానీ ప్రస్తుతం తీసికట్టుగా నిర్దేశించుకున్న పదుల కోట్ల రుణాలే రైతుల చెంతకు చేరని దయనీయ పరిస్థితి కనబడుతోంది. ఇక పదిశాతం వాటా ఎప్పటికి దక్కేను అని కౌలు రైతులు వాపోతున్నారు.

రేపటి నుంచి అరండల్‌పేట శివాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): అరండల్‌పేట 4/4వ లైనులోని పురాతన శివాలయం 124వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభమౌతాయని ఆలయ ప్రధాన అర్చకుడు కుందుర్తి భాస్కర్ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11వ తేదీ వరకు నిత్యం గణపతి హోమం, ఉపాలయమూర్తులకు అభిషేకాలు, మండప పూజలు, ధ్వజారోహణ, పుణ్యాహవచనం, చండీహోమం, సాముహిక లలిత సహస్రనామ పారాయణం, మహారుద్రాభిషేకం, వీరభద్రఅర్చన, గంగ మీనాక్షి సోమసుందరేశ్వస్వామికి శాంతి కల్యాణం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. బ్రహ్మోత్సవాల చివరి రోజైన ఈనెల 11న మధ్యాహ్నం అన్నదానం జరుగుతుందన్నారు.

వికీపీడియా ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

గుంటూరు (విద్య), ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో డిగ్రీ విద్యార్థులు వికీపీడియాపై అవగాహన, స్థాయి పెంచుకోగలిగితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉంటాయని వికీపీడియా ప్రాజెక్ట్ టీం ప్రోగ్రాం మేనేజర్ కృపాల్ కౌశిక్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ కళాశాల (స్వయం పాలిత) తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో వికీపీడియాపై ఒక రోజు వర్క్‌షాపు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జోత్స్నకుమారి తెలుగు విభాగాధిపతి డాక్టర్ నల్లపనేని విజయలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ వాసిరెడ్డి భవాని, డాక్టర్ దివిజాదేవి, డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, డాక్టర్ డీ ధాత్రికుమారి, ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చూడాలి

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రాష్ట్రంలోని అర్చకులు అందరికీ అందేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్‌కు అర్చక ఐక్యవేదిక నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ దేవదాయశాఖ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.రామచంద్రమోహన్‌ను ఆంధ్రప్రదేశ్ అర్చక ఐక్యవేదిక(అర్చక జేఏసీ) ప్రతినిధి బృందం మంగళవారం గొల్లపూడి కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అర్చక ఐక్యవేదిక చేసిన విజ్ఞప్తిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ అర్చక ఐక్యవేదిక నాయకులు జంధ్యాల వేంకట రామలింగేశ్వర శాస్త్రి, ఎంఏ శేషాచార్యులు, కే.కిరణ్‌కుమార్ ఉన్నారు.

చిత్తడి నేలల పరిరక్షణపై విద్యార్థులకు క్విజ్ పోటీలు

గుంటూరు (విద్య), ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): స్థానిక బస్టాండ్ సెంటర్లోని పరీక్షభవన్ లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ సౌజన్యంతో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ గౌసుల్ మీరా తెలిపారు.

క్విజ్ పోటీల్లో.. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రైలుపేట, గుంటూరు ప్రథమ, అంకిరెడ్డిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ద్వితీయ, నూతక్కి జడ్పీ ఉన్నత పాఠశాల తృతీయ బహుమతులను పొందాయి. డ్రాయింగ్ పోటీల్లో.. వి.వినీత, ఎస్‌జీఎస్‌కేఎంసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుంటూరు ప్రథమ, ఎస్.ధనుష్ ఎస్‌కేఎస్‌ఎంసీ ఉన్నత పాఠశాల, గుంటూరు ద్వితీయ, పి.శ్రావణి, ఏపీఆర్ఎస్ మైనారిటీ బాలికల ఉన్నత పాఠశాల, గుంటూరు తృతీయ బహుమతి. వ్యాసరచన పోటీల్లో.. ఎం భవిష్య, ఉప్పలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల.. ప్రథమ, ఎస్‌కే హఫ్సనాజ్, ఎస్‌జేఆర్ఆర్ఎంసీ ఉన్నత పాఠశాల గుంటూరు.. ద్వితీయ, ఎన్ సిరి, నారాకోడూరు జడ్పీ ఉన్నత పాఠశాల.. తృతీయ బహుమతి గెలుచుకున్నారు. ఉర్దూ డీఐ ఎస్కే ఎండీ ఖాసీం, ఎంఈవోలు అప్పారావు, శాంతిప్రియ, గంగాధర్, మల్లికార్జునరావు, ఏకాంబరేశ్వరరావు, బీవీ రమణయ్య, జ్యోతి కిరణ్, ప్రధానోపాధ్యాయులు వసుంధర, రాజీవ్ రత్న తదితరులు పాల్గొన్నారు.

గణపతి స్వామి బ్రహోత్సవాలు ప్రారంభం

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్వీఎన్ కాలనీ శ్రీవిజయ గణపతి స్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రపుష్ప నీరాజనం నిర్వహించారు.

అలరించిన భక్తి సంగీత విభావరి

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 4(ఆంధజ్యోతి): స్థానిక బ్రాడీపేట, శ్రీసిద్ధేశ్వరపీఠ పాలిత ఓంకార క్షేత్రంలో రథసప్తమి పురస్కరించుకుని స్వరరాగ సుధా ఆధ్వర్యంలో జరిగిన భక్తి సంగీత విభావరి ఆకట్టుకుంది. గాయకులు కేవీ సాయిబాబాశర్మ పలు భక్తి గీతాలు శ్రావ్యంగా ఆలపించారు. కీ బోర్డుపై రామకృష్ణశర్మ, తబాలపై షణ్ముఖశర్మ వాయిద్య సహ కారం అందించారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి జన్మదిన వేడుకలు

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : ఏపీ మాదిగ సంక్షేమ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, తాడికొండ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాదిగ మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్, తెలుగుదేశం పార్టీ నాయకులు కుమ్మరిగుంట్ల రమేష్ ఆధ్వర్యంలో నగరంలోని చుట్టుగుంట సాయి నగర్ కళాభారతి రెసిడెన్షియల్ బ్లైండ్ స్కూల్‌లో కేక్ కట్ చేసి అంధులకు పండ్లుపంపిణీ చేసారు. ఉండవల్లి శ్రీదేవి జన్మదినాన్ని విద్యార్థులతో జరుపుకొని పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నికంటి భాస్కర్, గరికిపాటి సుధీర్, పాస్టర్ బర్నబాస్, మార్క్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

● కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై న్యూఢిల్లీ నుంచి ఈసీ అధికారులు మంగళవారం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ నిర్వహించారు. శిక్షణలో భాగంగా అధికారులు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉప సంహరణ సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని ప్రక్రియలు ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకొని పటిష్టంగా చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల సహాయక రిటర్నింగ్ అధికారి, డీఆర్వో ఖాజావలి అధికారులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ నాగలక్ష్మి



క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

ఆరోగ్య సిబ్బందికి పాప్‌స్మియర్, మెమోగ్రామ్ పరీక్షలు

గుంటూరు మెడికల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ క్యాన్సర్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీ నింగ్ శిబిరం జరిగింది. డీఎంహెచ్‌వో డాక్టర్ కే.విజయలక్ష్మి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ స్క్రీనింగ్ శిబిరంలో ఒమేగా హాస్పిటల్‌కు చెందిన సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ ఎంజీ నాగకిషోర్, రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ పీగీతా రుక్మిణి, ఇతర అంకాలజీ వైద్య నిపుణులు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు జరిపారు. 52 మంది మహిళలకు పాప్‌స్మియర్ పరీక్షలు, 35 మంది మహిళలకు మెమోగ్రామ్ పరీ క్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రావణ్‌బాబు, డాక్టర్ రోహిణి రత్నశ్రీ, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో అవగాహన ర్యాలీ..

వరల్డ్ క్యాన్సర్ డే పురస్కరించుకొని గుంటూరు వైద్య కళాశాల నాట్కో క్యాన్సర్ సెంటర్ నుంచి నగరంలో మంగళవారం వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూపరింటెం డెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రభుత్వాస్పత్రి క్యాన్సర్ వైద్యులతో పాటు చలపతి ఫార్మసీ కళాశాల విద్యార్థులు నగర ప్రధాన కూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్‌పై అవగాహన కల్పించేలా విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం శుశృతహాల్‌లో నర్సింగ్ సిబ్బందికి క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంకాలజిస్టులు డాక్టర్ టీవీ శివరామకృష్ణ, డాక్టర్ వెంకా రెడ్డి, డాక్టర్ మురళీకృష్ణ, మురళీ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జాహ్నవి, నాట్కో సమన్వయకర్త వై.అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

వైద్య కళాశాల ఆధ్వర్యంలో..

క్యాన్సర్‌ను అరికడదాం అనే నినాదంతో గుంటూరు వైద్యకళాశాలకు చెందిన 500 మంది వైద్య విద్యార్థులు మంగళవారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జీఎంసీ నుంచి ప్రారంభమైన ర్యాలీ జిల్లా కోర్టు మీదుగా మున్సిపల్ ట్రావెలర్స్ బంగ్లా సెంటర్‌కు చేరు కొంది. అనంతరం విద్యార్థులు అక్కడ ప్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారి, అంకాలజిస్ట్ డాక్టర్ బత్తుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల్లో వసతుల కల్పనపై దృష్టి సారించాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగర శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సచివాలయ కార్యద ర్శులు ప్రజల నుంచి అందే ఫిర్యాదులు, అర్జీలపై బాధ్యతగా వ్యవహరించాలని నగర కమి షనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కమిషనర్ నల్లచెరువు, శ్రీనివాస కాలనీ నివాసితులు మౌలిక వసతులు కోరుతూ అందించిన అర్జీ మేరకు సదరు కాలనీ, నల్లచెరువు, ఏటుకూరు రోడ్ కంపోస్ట్ యార్డ్, బ్రాడీపేట మస్టర్ పాయింట్ తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యలపై ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సీఎంవోహెచ్ డాక్టర్ అమృతం, డీసీపీ సూరజ్‌కుమార్, ఈఈ సుందర్రామిరెడ్డి, ఎంహెచ్‌వో డాక్టర్ రవిబాబు, ఏసీపీ వెంకటేస్వర్లు, ఆర్‌వో రెహ్మాన్, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్య దర్శులు పాల్గొన్నారు.



ఏటుకూరు రోడ్డులో పరిశీలన చేస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

శిక్షణ పూర్తి చేసుకున్న అధ్యాపకులకు సత్కారం

గుంటూరు (విద్య), ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): అఖిలభారత సాంకేతిక విద్యామండలి నిర్వహించిన ఎమర్జింగ్ కంప్యూటర్ సైన్స్ కోర్సుల శిక్షణలో ఉతీర్ణులై పీజీ సర్టిఫికెట్లు పొందిన 13 మంది ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులను మంగళవారం అభినందించారు. కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులు శిక్షణ పూర్తి చేయడం హర్షణీయమని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు తెలిపారు. సందర్భంగా అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అకడమిక్, ఆర్అండ్‌డీ డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్‌వీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



అధ్యాపకుల అభినందిస్తున్న రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

ఘనంగా మఖ్దూం మొహియుద్దీన్ జయంతి

గుంటూరు (విద్య), ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): స్థానిక కంకరగుంటలోని ఎస్టీయూ భవన్‌లో మంగళవారం ఉపాధ్యాయ ఉద్యమనేత మఖ్దూం మొహియుద్దీన్ జయంతి ఘనంగా నిర్వహించారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి మాట్లాడుతూ మఖ్దూం స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉర్దూ కవిగా, ప్రముఖ కార్మిక నాయకుడిగా, మాజీ ఎమ్మెల్యేగా, మాజీ ఎమ్మెల్సీగా ప్రశంశనీయ పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కెనడీ, జేవీఎస్ ప్రసాద్, వై.శ్యాంబాబు, పి.శ్రీనివాసరావు, సుబ్బారావు, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటి గెలుపు కోసం సమావేశం

గుంటూరు, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం ఆయన సతీమణి ఆలపాటి మాధవి నేతృత్వంలో మంగళవారం గుంటూరు లక్ష్మీపురంలోని ఆలపాటి కార్యాలయంలో మహిళలు సమావేశం నిర్వహించారు. ఆలపాటిని గెలిపించడానికి కావలసిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకున్నారు. సామాన్యుల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించాలని, ప్రధానంగా మహిళల్లో ప్రచారం నిర్వహించాలని ఆ సమావేశంలో మహిళా నేతలు నిర్ణయం తీసుకున్నారు.



ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా సతీమణి మాధవి నేతృత్వంలో సమావేశమైన కూటమి పార్టీల మహిళా నేతలు

విద్యను కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

● ఎస్పీ ఎస్ సతీష్‌కుమార్



మాట్లాడుతున్న ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి అభ్యసించాలని, తల్లిదండ్రులు విద్యార్థుల అభిరుచులకు ప్రాధాన్యమిస్తూ ప్రోత్సహించాలని ఎస్పీ ఎస్ సతీష్‌కుమార్ సూచించారు. మంగళవారం శ్యామలనగర్‌లో జరిగి న శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ 50వ వార్షిక వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యావిధానంలో మూస పద్ధతులు మంచివి కాదని, సబ్జెక్టును అర్థం చేసుకుని చదివేలా విద్యార్థుల్ని ప్రోత్సహించాలని ఎస్పీ సూచించారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ సీహెచ్ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ గురువుల్ని, తల్లిదండ్రుల్ని గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ సీఏ వో దుర్గారఘురామ్, పాలడుగు లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ సుధామాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నేటి విద్యార్థులే రేపటి నవ సమాజ నిర్మాతలు

● ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



ఎస్ఎస్‌సీ న్యూమోడల్ పేపర్‌తో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): 'నేటి విద్యార్థులే రేపటి నవ సమాజ నిర్మాతలు అనేది నానుడని, అలాంటి విద్యార్థులపై విద్యకు ఖర్చు పెడితే వారి కుటుంబ భవిష్యత్తుకే కాకుండా, సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్సీ, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. బృందావన్‌గార్డెన్స్‌లోని కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తలరాతను మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉందన్నారు. ఈ సంవత్సరం గుంటూరు నగరంలోని 14 మున్సిపల్, 2 ప్రభుత్వ పాఠశాలలు, రూరల్ పరిధిలోని 8 జిల్లా పరిషత్ మొత్తం 24 ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 2025 మంది విద్యార్థులకు అత్యంత ప్రయోజనకరంగా ఎస్ఎస్‌సీ న్యూమోడల్ టెస్ట్ పేపర్-2025 పుస్తకాన్ని ఉచితంగా అందజేసినట్లు ఆయన తెలిపారు.

డీఎస్సీ అభ్యర్థులకు మెటీరియల్ అందజేత

గుంటూరు (తూ ర్పు), ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): వేణు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ డెవలప్ మెంట్ వెల్ఫే ర్ సొసైటీ ఆధ్వ ర్యంలో డీఎస్సీకి శిక్షణ పొందుతున్న పీఈటీ అభ్యర్థులకు ఉచితం గా మెటీరియల్ పం పిణీ కార్యక్రమం జరి గింది. స్థానిక తారకరామనగర్, వేణు బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన కార్యక్ర మానికి జిల్లా బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు దామచర్ల శ్రీనివాసరావు హాజరై అభ్యర్థులకు మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి వేణు, సీహెచ్ రత్నాకర్, రామకోటి, అథ్లె టిక్ కోచ్‌లు భాష్యం రామకృష్ణ, జీవీఎస్ ప్రసాదు, అంకాల సుబ్బారావు, బి.కిరణ్‌కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు

గుంటూరు (తూ ర్పు), ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): స్థా నిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటే శ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో రథసప్త మి వేడుకలు ఘనంగా జరిగాయి. సూర్యభగవానుని మూల విరాట్‌కు విశేష అభిషేకా లు, అర్చనలు, అలంకరణ, విశేష పొంగలి నివేదన నిర్వహించారు. సాయంత్రం జరి గిన కల్యాణవైభవం కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కేవీ శ్రీరంగనాయకి అధ్యక్షత వహించారు. సభలో సాహితీవేత్తలు డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి సీతాక ల్యాణం డాక్టర్ వేమూరి సత్యవతి రుక్మిణీ కల్యాణం, ఇందిర పద్మావతి కల్యాణం అం శాలపై ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించారు. కార్యక్రమంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ నిర్వాహకులు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, ఆలయ పాల కమండలి అధ్యక్షులు మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : తాడేపల్లి పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రట రీస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నాయకులు పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజని కలసి పంచాయతీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ఎదుర్కొంటున్న పలు సమస్యలతో పాటు సర్వీస్ మేటర్స్‌పై చర్చించారు. ఈ విషయంపై కమిషనర్ సానుకూలంగా స్పందించి పంచాయతీ కార్యదర్శులు సమస్యలను ఏట్టి పరిస్థితులలోను పూర్తిస్థాయిలో మీరు అనుకునే దానికంటే ఎక్కువ సంతృప్తికరంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిదంగా పంచాయతీల అప్‌గ్రేడేషన్, గ్రేడ్స్ కుదింపు, అశుతోష్ మిశ్రా కమిటీ సిఫారసులను అమలు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రమేష్, నాయకులు నాగేశ్వరరావు, అన్వర్ బాషా, విజయ్, సాయిరాం, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు హేయం

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 4(ఆంధజ్యోతి): న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై నిరసనలు తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేయడం హేయమని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యశ్వంత్, శివ అన్నా రు. అన్నమయ్య జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి మాధవ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగ ళవారం స్థానిక లాడ్జి సెంటర్లో ధర్నా చేపట్టారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో సీఎం కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. నిరసనల్లో ప్రణీత్, డేవిడ్, సాగర్, కిరణ్, బూమేష్, తేజ, సుమంత్, బాబు, అంకమరాజు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు పశ్చిమ అభివృద్ధికి నిధులివ్వండి

● మంత్రి లోకేశ్‌ను కోరిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి




మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అసం పూర్తిగా నిలిచిపోయిన పనులకు నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పా టునందించాలని రాష్ట్ర మానవ వనరులశాఖ మంత్రి నారాలోకేశ్‌ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. ఉండవల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం లోకేశ్‌ను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల గురించి ఆమె వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 'మీతోనే నేను- మీవెంటే నేను' అంటూ నిత్యం ప్రజలు, పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మాధవి చేస్తున్న కృషిని, ఆమె పనితీరును మంత్రి లోకేశ్ ప్రశంసించారు. నియోజకవర్గ సమస్యలను మంత్రికి వివరించిన ఆమె గుంటూరులో డ్రైనేజీ వ్యవస్థ లోపం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. గతంలో టీడీపీ హయాంలో శ్రీకారం చుట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను వైసీపీ నిర్లక్ష్యం చేసి వదిలేసిందని, ఆ పనులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించాలని ఆమె కోరారు. గుంటూరు మిర్చి యార్డు ఎదుట బీసీ భవన్ నిర్మాణానికి, బృందావన్ గార్డెన్స్‌లోని నార్ల వెంకటేశ్వర ఆడిటోరియం, ఏసీ కళాశాల ఎదురు ఉన్న అంబేద్కర్ భవన్ నిర్మాణానికి తోడ్పాటునివ్వాలని కోరారు. వాటిని పరిశీలించిన మంత్రి లోకేశ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం గుంటూరు నగర పాలకసంస్థలో జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంలో కేంద్రమంత్రి పెమ్మసాని నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎన్డీయే కూటమి నేతలు చేసిన కృషిని లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదేస్ఫూర్తితో త్వరలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఘన విజయం సాధించాలని సూచించారు.

అమరావతిని అడ్డుకోవడమే లక్ష్యంగా సాగిన జగన్ పాలన

● తెనాలి శ్రావణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న తెనాలి శ్రావణ్‌కుమార్

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): గడిచిన ఐదేళ్లలో అమరావతి అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ విమర్శించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, మూడు రాజధానుల పేరుతో అమరావతి రాజధాని నిర్మాణ పనులను నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగిపోతుందని అసత్యమైన ప్రచారాలు చేశారని, అమరావతి అడవిని తలపిస్తుందని, శ్మశానం అంటూ కూడా ఇష్టారీతిన మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణం జరగకుండా అడ్డుకోవడమే జగన్ లక్ష్యంగా ఐదేళ్ల పాలన కొనసాగిందని, అందుకే ప్రజలు జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాజధాని నిర్మాణానికి ఇప్పటికే రూ.45వేల కోట్లతో పనులు ప్రారంభించామన్నారు. వైసీపీ పాలనలో అమరావతి భూములలో పెరిగిన పిచ్చి మొక్కలు పీకడానికి, ఐకానిక్ టవర్ల నిర్మాణంలో నిలిచిన నీరు తోడటానికి రూ.36 కోట్లు వృథా ఖర్చు మిగిల్చిన ఘనుడు జగన్మోహన్‌రెడ్డి అని శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, బొబ్బిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ ప్రీమియర్ బ్రాంచ్ ప్రారంభం



యూనియన్ బ్యాంక్ ప్రీమియర్ బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న పంకజ్ ద్వివేది, భాస్కరరావు, జవహర్ తదితరులు

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అత్యాధునిక సౌకర్యాలతో ఖాతాదారుల బ్యాంకింగ్ అనుభవం ఆనందమయం చేసేలా నూతన శాఖను బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ్ ద్వివేది మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడీ ద్వివేది మాట్లాడుతూ యర్రబాలెం గ్రామ నివాసితులను యూబీఐ కుటుంబానికి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. వారు మరింత ప్రోత్సహించాలని కోరారు. జోనల్ హెడ్ సీవీఎన్ భాస్కరరావు మాట్లాడుతూ విజయవాడ జోన్‌లో ప్రీమియం బ్రాంచ్ ఇదే మొదటిదని తెలియజేశారు. రీజనల్ హెడ్ ఎస్.జవహర్ మాట్లాడుతూ నూతన బ్రాంచ్‌లో కస్టమర్లు పలు రకాలైన డిపాజిట్ ఉత్పత్తులను ఉపయోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్‌హెడ్ కే బెనర్జీ, సిబ్బంది, ఖాతాదారులున్నారు.

పశువుకు ప్రాణం పోశారు

● గుంటూరు పాలీ క్లినిక్‌లో అరుదైన శస్త్రచికిత్స

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): సిజేరియన్ చేసి ప్రాణాపాయకర స్థితిలో ఉన్న పశువుకు ప్రాణం పోశారు. గుంటూరు రూరల్ మండలంలోని అడవితక్కెళ్లపాడు కు చెందిన గేదె తొమ్మిది నెలల సూడితో ఉంది. ఈ గేదె గర్భసంచి మెలిక పడటంతో దూడ లోపలే చనిపోయింది. ఈ విషయం పశు యజమానికి అర్థం కాలేదు. దూడ చని పోయిన తర్వాత గేదె ఆరోగ్య పరిస్థితిలో మార్పు రావటం మొదలైంది. సూడి గేదె ఈనడానికి వచ్చి అనారోగ్యంతో ఉందని భావించిన యజమాని స్థానిక పశువైద్యులను సంప్రదించారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన పశువైద్యులు గేదెను జిల్లా పాలీ క్లినిక్‌కు రిఫర్ చేశారు. పాలీ క్లినిక్‌లో ఉన్న సర్జన్ డాక్టర్ నాగేశ్వరరావు గర్భసంచి మెలికపడి లోపల దూడ చనిపోయి, గేదెకు తీవ్రమైన ఇన్ఫెక్షన్ సోకిన విషయాన్ని గుర్తించారు. వెంటనే సిజేరియన్‌కు ఏర్పాటు చేశారు. మూడు గంటల పాటు శ్రమించి సిజేరియన్ నిర్వహించిన వైద్యులు లోపల చనిపోయిన దూడను బయటకు తీసి, మెలిక పడిన గేదె గర్భాశయం యథాస్థితికి తీసుకువచ్చారు. ప్రస్తుతం గేదెను జిల్లా పాలీ క్లినిక్ ఇన్ వార్డ్‌లో ఉంచి వైద్యం చేస్తున్నారు. సకాలంలో సిజేరియన్ జరగడంతో గేదె మృత్యువాత నుంచి బయటపడిందని డాక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు



స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): బ్రాడీపేట శ్రీసిద్ధేశ్వరీ పీఠపాలిత ఓంకార క్షేత్రంలో 91వ శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం నగర సంకీర్తన, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణాల్లో భాగంగా శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి కల్యాణం కనుల పండువగా వేదమంత్రాల నడుమ నిర్వహించారు. రథసప్తమి సంద ర్భంగా ఆలయ ప్రాంగణంలోని సూర్యనారాయణ స్వామివార్లకు అభిషేకార్చనలు చేశారు. అనంతరం మంచి కంటి వెంకట సత్యవతిచే శ్రీమద్రామాయణ ప్రవచనం కార్యక్రమం జరిగింది. కార్యక్ర మాల్ని ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

మహిళ చేతిలో బ్యాగు గుంజుకెళ్ళిన అగంతకులు

గుంటూరు ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుజ్జనగుండ్ల డీమార్ట్ వద్ద మంగళవారం పట్టపగలు అగంతకులు ఓ మహిళ చేతిలోని బ్యాగును గుంజుకొని పారిపోయారు. పట్టాభిపురం సీఐ వీరేంద్రబాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ముత్యాల లక్ష్మి (55) అనే మహిళ మంగళవారం మధ్యాహ్నం గుజ్జనగుండ్లలోని ఇండియన్ బ్యాంకులో 15 వేలు డ్రా చేసింది. అప్పటికే ఆమె బ్యాగులో మరో 15 వేలు ఉన్నాయి. తన కుమారుడు, కోడలతో కలిసి బ్యాగులో రూ.30 వేలు పెట్టుకొని ఆమె డిమార్ట్‌లో షాపింగ్‌కు వెళ్లారు. అనంతరం ఇంటికి వెళ్ళేందుకు ముగ్గురు డి మార్ట్ ఎదుట ఆటో కోసం ఎదురు చూస్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు అగంతకులు ఆమె చేతిలోని బ్యాగును గుంజుకొని పారిపోయారు. బాధితురాలు ముత్యాల లక్ష్మి ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు

విస్తృత ఏర్పాట్లు

- 483 పోలింగ్ కేంద్రాలను ఈసీకి ప్రతిపాదించాం
- ఒక్కో పోలింగ్ బూత్‌కు ఐదుగురు సిబ్బందికి డ్యూటీలు
- సాధారణ ఎన్నికల వలే వెబ్ కాస్టింగ్, సీసీ టీవీ ఏర్పాట్లు
- 'ఆంధ్రజ్యోతి'తో కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఆర్‌వో నాగలక్ష్మి



గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సజావుగా జరుగుతున్నాయని రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లోని మండలాల్లో ఈ నియోజకవర్గం ఏర్పడింది. ఇప్పటివరకు 3 లక్షల 46 వేల 614 మంది ఓటర్లుగా నమోదయ్యారు. వారిలో 2,06,225 మంది పురుషులు, 1,40,344 మంది మహిళలు, 45 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. వీరంతా ఓటు హక్కు విని యోగించుకునేందుకుగాను 483 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగింది. 416 పోలింగ్ బూత్‌ల ఇదివరకే ఏర్పాటు చేయగా వెయ్యి ఓటర్ల సంఖ్య దాటిన కేంద్రాలకు అనుబంధంగా మరో 67 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘానికి ప్రతిపాదించడం జరిగింది. ఈసీ అనుమతి రాగానే వాటిని కూడా నోటిఫై చేస్తామని చెప్పారు. ఎన్నికల నిర్వహణపై ఆర్‌వో నాగలక్ష్మి మంగళవారం సాయంత్రం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్షన్ నోటిఫికేషన్‌ని ఈ నెల 3వ తేదీన ప్రకటించాం. ఇప్పటివరకు ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. రెండో రోజైన మంగళవారం నామినేషన్లు దాఖలు కాలేదన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, ఏలూరు జిల్లాకు సంబంధించి నూజివీడు, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి, కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాలతో పాటు బాపట్ల జిల్లాలోని వేమూరు, కొల్లూరు, చుండూరు, భట్టిప్రోలు, అమర్తలూరు, నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి, రేపల్లె, బాపట్ల, పిట్టలవానిపాలెం, కర్లపాలెం మండలాల్లో ఎలక్షన్ కోడ్ అమలులో ఉంటుందని ఆర్‌వో తెలిపారు. ఎన్నికల కోడ్‌ని సాధారణ ఎన్నికల ప్రవర్తన నియమావళి వలే అమలు చేస్తున్నాం. రాజకీయ నాయకుల విగ్రహాలన్నింటికి ముసుగులు వేశాం. బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించడం జరిగిందన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహణ కోసం జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించి వారికి బాధ్యతలు కేటాయించడం జరిగింది. ఎన్నికలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లను పరిశీలించి నివేదిక ఇవ్వాలని నోడల్ అధికారులను ఆదేశించాం. నిబంధనల మేరకు పోలింగ్‌స్టేషన్‌లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, పోలింగ్ గదులు విశాలంగా వుండి వెలుతురు బాగా వుండేటట్లు చూస్తున్నాం. ఎన్నికలు పేపర్ బ్యాలెట్ ద్వారా జరుగుతున్నందున బ్యాలెట్ బాక్సులను మరమ్మత్తులు చేపట్టి వాటికి బాగా ఆయిలింగ్ చేసి వివరాలు ఇవ్వాల్సిందిగా ఆదేశించామన్నారు. గతంలో వలే గుంటూరు నగరంలోని ఆంధ్ర క్రైస్తవ(ఏసీ) కళాశాలలో పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇందుకోసం ఒక ప్రణాళికని రూపొందించామన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు సామాగ్రి తరలింపు, పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొచ్చేందుకు రూట్ మ్యాప్‌లను సిద్ధం చేస్తున్నామన్నారు.

ఒక్కో పోలింగ్ బూత్‌కు ఐదుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తారు. వారిలో ఒకరు ప్రిసైడింగ్ అధికారి కాగా, ముగ్గురు ఓపీవోలు, ఒక ప్రిసైడింగ్ అధికారి ఉంటారు. ఇందుకోసం 2,415 మంది సిబ్బంది అవసరం అవుతారు. వీరికి అదనంగా మరో 25 శాతం రిజర్వు సిబ్బంది అవసరం. ఎన్నికల నిర్వహణలో అనుభవం ఉన్న అధికారులు, సిబ్బందిని నియమిస్తున్నాం. కొద్ది రోజుల్లో ఎన్నికల డ్యూటీల నిర్వహణపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు.

'యూత్ ఫర్ మై భారత్'లో వీవీఐటీ విద్యార్థులు

పెదకాకాని, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): నేషనల్ స్వయం సేవక్ (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో అస్సాంలోని అస్సాం అగ్రికల్చరల్ యూనివర్సిటీ నందు జనవరి 21 నుంచి 27 వరకు నిర్వహించిన జాతి సమగ్రతా శిబిరం "యూత్ ఫర్ మై భారత్" నకు వీవీఐటీ కళాశాలకు చెందిన బి.వి. అజయ్ కుమార్, సీహెచ్ జీవన అనే ఇద్దరు విద్యార్థులు హాజరయ్యారని కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మంగళవారం తెలిపారు. యువతను శక్తివంతం చేయడానికి మరియు దేశ నిర్మాణ కార్యకలాపాలలో నిమగ్నం చేయడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరానికి దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాల నుంచి 200 మంది ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులను ఎంపిక కాగా, కేవలం వీవీఐటీ కళాశాల నుంచి ఈసీఈ విభాగానికి చెందిన బి.వి. అజయ్ కుమార్, సీఎస్ఈ విభాగానికి చెందిన సీహెచ్ జీవన ఎంపిక కావడం విశేషం అని వివరించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ బృందం ద్వారా గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు, సార్వత్రిక ఎన్నికల సమయంలో ఓటరు అవగాహనా సదస్సులు పలు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్న తీరును పరిగణలోనికి తీసుకుని ఈ విద్యార్థులు ఎంపిక చేయబడ్డారని ఆయన తెలిపారు. శిబిరంలో విద్యార్థులు సమైక్యతా, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి అంశాలపై చర్చలు, సామూహిక కార్యక్రమాలలో పాల్గొన్నారని తెలిపారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుంచి పాల్గొన్న 10 మంది విద్యార్థులతో కలిసి తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా కోలాటం, కూచిపూడి నృత్యం, రంగవల్లు లను ఈ శిబిరంలో ప్రదర్శించారని తెలిపారు. అనంతరం అజయ్ కుమార్. జీవనలను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపాల్ వై. మల్లికార్జున రెడ్డి అకడమిక్ డీన్ కె.గిరిబాబు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఐ.ఎల్.కె భక్తసింగ్ తదితరులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్

నల్లి తెగులుతో తాలుకాయలు

- మార్కెటింగ్ జేడీ ఎదుట రైతుల ఆవేదన

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మిర్చికి ఈ ఏడాది కూడా నల్లి తెగులు సోకింది. దీనివలన తాలుకాయలు ఎక్కువ శాతం వస్తున్నాయి. రంగు లేకపోతుండటంతో ధర రావడం లేదని ఆరుగాలం కష్టపడి మిరపకాయలను పండించిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాలుకాయల వలన మార్కెట్‌యార్డులో తేజ వెరైటీకి ధర క్వింటాల్ రూ. 7 వేల నుంచి రూ. 7,500, సీడ్ వెరైటీలకు రూ. 5 వేల నుంచి రూ. 6 వేలు మాత్రమే వస్తున్నాయని చెప్పారు. మంగళవారం ఉదయం మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత ఆదేశాల మేరకు విజయవాడ రీజియన్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు, ఏడీ(ఎం) బీ రాజబాబు మిర్చియార్డులో విస్తృతంగా పర్యటించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలను వెలిబుచ్చారు. అనంతరం యార్డు పరిపాలన భవనంలో ఉన్నతశ్రేణి కార్యదర్శి చంద్రికతో కలిసి సెక్రెటరీలు, అసిస్టెంట్ సెక్రెటరీలు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జేడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మిర్చి యార్డులో రైతులు ఎక్కడా ఇబ్బంది పడరాదన్నారు. ఏ రోజు వచ్చిన రైతులు ఆ రోజు మిర్చిని అమ్మేసుకొని వెళ్లిపోయేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గత ఏడాది వలే యార్డుని బ్లాకులుగా విభజించి సెకటరీలు, సూపర్‌వైజర్లకు డ్యూటీలు వేసి బాధ్యతలు కేటాయించాలని సూచించారు. జిల్లా ఎస్పీని కలిసి ఒక పోలీసు అవుట్‌పోస్టు శాశ్వతంగా మిర్చియార్డులో ఏర్పాటు చేసేలా సహాయం తీసుకోవాల న్నారు. అదనపు సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవాలన్నారు. యార్డులో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అవసరమైతే అన్ని గేట్లు తెరిచి సరుకుని లోనికి అనుమతించాలని ఆదేశించారు. ఎక్కడా డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చూసుకోవా లన్నారు. అలానే మార్కెట్ ఫీజు వసూళ్లను లక్ష్యం మేరకు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ గ్రేడ్‌ల సెక్రటరీలు సుబ్రహ్మణ్యం, ఆంజనేయ సింగ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మిర్చియార్డులో రైతులతో మాట్లాడుతున్న మార్కెటింగ్ జేడీ కాకుమాను శ్రీనివాసరావు, ఇతర అధికారులు

సబ్‌కలెక్టర్ చొరవతో స్వగ్రామానికి

- విశాఖవాసులను ట్రైన్లో నుంచి దింపేసిన టీసీ
- తెనాలి రైల్వేస్టేషన్‌లో బాధిత కుటుంబం పడిగాపులు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వైద్యం చేయించుకునేందుకు ఓ కుటుంబం విశాఖ నుంచి కడపకు వెళ్లగా అక్కడ వారి లగేజ్ పోవడం.. డబ్బులు లేకపోవడంతో టిక్కెట్ లేకుండా రైలు ఎక్కడంతో టీసీ తెనాలిస్టేషన్‌లో దింపేయగా సబ్‌కలెక్టర్ చొరవతో వారు స్వగామానికి వెళ్లారు. ఈ ఉదంతం మంగళవారం తెనాలిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. విశాఖదగ్గర గంపరాయి గ్రామానికి చెందిన కాశయ్య కాళ్లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వైకల్యానికి గురయ్యాయి. దీంతో కడపలో చికిత్స నిమిత్తం భార్య పిల్లలతో వెళ్లాడు. ఆస్పత్రిలో వైద్యులను కలిసి వచ్చే క్రమంలో లగేజిని గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీంతో కట్టుబట్టలతో మిగిలిన ఆ కుటుంబం తిరిగి స్వగ్రామానికి చేరేందుకు డబ్బులు లేకపోవడంతో రైల్వే పోలీసులకు విషయం చెప్పారు. ట్రైన్ ఎక్కి. టీసీకి వివరాలు తెలిపితే ఇబ్బంది పెట్టడని చెప్పడంతో కుటుంబసభ్యులతో కాశయ్య ట్రైన్ ఎక్కాడు. రైలు తెనాలి సమీపంలోకి వచ్చేసరికి టిక్కెట్ లేకుండా ప్రయాణానికి టీసీ నిరాకరించారు. విషయం చెప్పి బతిమిలాడినా అంగీకరించకుండా తెనాలి స్టేషన్లో దించేశాడు. అక్కడ దీనంగా కూర్చున్న వారి దుస్థితి గురించి స్థానికులు సబ్‌కలెక్టర్‌కు సమాచారం ఇచ్చారు. స్పందించిన సబ్‌కలెక్టర్ సంజనసిన్హా తక్షణమే వారిని ఆదుకోవాలని తహసీల్దార్ గోపాలకృష్ణను ఆదేశించారు. దీంతో స్టేషన్‌కు వెళ్లి ప్లాట్‌ఫాంపై ఉన్న వారిని సబ్‌కలెక్టర్ కార్యాలయానికి తీసుకువచ్చి వారి ఆకలితీర్చారు. అనంతరం వారు తిరుగు ప్రయాణానికి అవసరమైన ఏర్పాట్లు చేసి మధ్యాహ్నం జన్మభూమి ట్రైన్‌కు టిక్కెట్లు కొనిచ్చి దారిఖర్చులకు కొంత నగదు సమకూర్చి తహసీల్దార్ గోపాలకృష్ణ, సిబ్బందితో వారిని స్టేషన్‌లో ట్రైన్ ఎక్కించారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న తమకు అధికారులు చూపిన చొరవకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సబ్‌కలెక్టర్, తహసీల్దార్ స్పందించిన తీరును పలువురు అభినందించారు.



తెనాలిలో బాధితులను ట్రైన్ ఎక్కిస్తున్న తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది

పక్కాగా రోగుల లెక్క

- ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో సమగ్ర వివరాలు



రోగుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న దృశ్యం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : రోగులు చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చినప్పుడు వారిని పరీక్షించిన వైద్యులు రోగుల ఓపీ షీట్‌పై వ్యాధి, వైద్య పరీక్షల వివరాలను, వాడాల్సిన మందులను రాసి పంపించే వారు. ఆయా వివరాలు మరెక్కడా నమోదు అయ్యే పరిస్థితి లేదు. అనంతరం మరోమారు ఆ రోగి మరోమారు ఆస్పత్రికి వచ్చిన సందర్భంలో ఆ ఓపీ షీటు లేనట్లయితే గతంలో ఆ రోగి ఆరోగ్య స్థితి గురించిన పూర్తి సమాచారం వైద్యులకు తెలిసే అవకాశం లేదు. దీంతో రోగుల పూర్వ ఆరోగ్య పరిస్థితిని అనుసరించి ప్రస్తుతం వ్యాధికి చికిత్స అందించే అవకాశం వైద్యులకు ఉండటం లేదు. ఈ సమస్యలను పరిష్కరిచేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగానే ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ యాప్‌ను అభివృద్ధి చేశాయి. ఆ యాప్‌లో రోగులకు అందించే చికిత్స సమగ్ర వివరాలు నమోదు కానున్నాయి.

సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు వచ్చే రోగుల ఆరోగ్య సమగ్ర సమాచారం వివరాలు ఇకపై పక్కాగా ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో నమోదు కానున్నాయి. ఆస్పత్రి సిబ్బంది సమన్వయంతో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ యాప్‌లో రోగి ఆధార్, సెల్‌ఫోన్ నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేస్తారు. అనంతరం ఓపీ షీటులో రోగి పేరు, వయస్సు వంటి వివరాల నమోదుతో పాటు తొమ్మిది అంకలతో నెంబరు ఇస్తారు. ఆ నంబరు ఆధారంగానే ఆయుష్మాన్ భారత్ యాప్‌లో ఆ రోగి ఆరోగ్య స్థితిగతుల వివరాలను నమోదు చేస్తారు. రోగి ఆధార్, లేదా ఆ తొమ్మిది అంకెల నంబరు ఆధారంగా దేశంలో ఏ ఆస్పత్రిలోనైనా ఆ రోగి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు అందించే వైద్య సేవలన్నీ ఎన్‌టీఆర్ వైద్య సేవలో నమోదు చేయాలని ఇప్పటికే సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు అందించే వైద్యం, వార్డుల్లో వారికి అందిస్తున్న చికిత్స వివరాలను ఎన్‌టీఆర్ వైద్య సేవల్లో నమోదు చేస్తే దీని ఆధారంగా నగదు ఇస్తారు. ఇప్పటికే సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో ఈ ప్రక్రియ కొన సాగుతుంది. ఇప్పటి వరకు శస్త్ర చికిత్సలు చేసుకున్న రోగుల వివరాలను మాత్రమే నమోదు చేశారు. ఇప్పుడు ఎన్‌టీఆర్ వైద్య సేవలో రోగులకు అందించే వైద్యం వివరాలను నమోదు చేస్తున్నారు.

రోగుల సమాచారం పక్కాగా...



ఆస్పత్రికి వచ్చి చికిత్స పొందుతున్న రోగుల వివరాలు పక్కాగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషనన్‌లో వివరాలు నమోదు చేస్తున్నాం. ఆస్పత్రికి వచ్చే రోగుల సమగ్ర సమాచారం నమోదువుతుంది. దీనివలన రోగులకు మెరుగైన వైద్యం అందుతుంది.

-డాక్టర్ లక్ష్మణరావు,
ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్, సత్తెనపల్లి



బయో కెమిస్ట్రీ విభాగానికి

రాఘవశర్మ రూ.10 లక్షల విరాళం

- డాక్టర్ మోహనలక్ష్మి రూ.3 లక్షలు



డాక్టర్ సుందరాచారికి చెక్‌ను అందజేస్తున్న బయో కెమిస్ట్రీ వైద్యులు

గుంటూరు మెడికల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): గుంటూరు వైద్య కళాశాలలో బయో కెమిస్ట్రీ విభాగంలో మెడికల్ పీజీ విద్యార్థులను పరిశోధన రంగంలో ప్రోత్సహించే క్రమంలో అవసరమైన వైద్య పరికరాల కొనుగోలుకు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పీవీ రాఘవశర్మ రూ.10 లక్షల విరాళం అందజేశారు. ఈ నిధులతో ఈ విభాగానికి అవసరమైన సెమి ఆటోమేటెడ్ హెలీనా ఎలక్ట్రో ఫోరేసిస్, హెర్బా ఎలీజా రీడర్, హెలీనా కొయగ్లోమెట్రి పరికరాలను కొనుగోలు చేశారు. పలు రకాల కేన్సర్ వ్యాధుల నిర్ధారణకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. పలు వైరస్ మార్కర్లను తెలుసుకోవచ్చు. బయోకెమిస్ట్రీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జె మోహనలక్ష్మి వ్యక్తిగతంగా రూ.3 లక్షలు ఇదే విభాగానికి విరాళం అందజేశారు. దీనితో వైద్య పరికరాలు, రిఫ్రిజిరేటర్, ఏసీ వంటివి కొనుగోలు చేస్తారు. డాక్టర్ రాఘవశర్మ అందజేసిన చెక్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారికి బయో కెమిస్ట్రీ వైద్యులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో బయో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ నవనీత లక్ష్మి, డాక్టర్ మోహనలక్ష్మి, డాక్టర్ భానుకుమార్, డాక్టర్ మరియ కుమారి, డాక్టర్ ఇబ్రహీం పాల్గొన్నారు.

జీఎంసీకి డాక్టర్ లక్ష్మీ రజని రూ.10 లక్షలు..



వైద్య కళాశాలకు చేరిన కుర్చీలు

గుంటూరు వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ విద్యార్థులు పరీక్ష హాల్‌లో కూర్చునేందుకు అవసరమైన కుర్చీలు బల్లల కొనుగోలు కోసం ఎన్నారై డాక్టర్ నర్రం నేని లక్ష్మీరజని రూ.10 లక్షల విరాళం అందజేశారు. గుంటూరు వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసించిన ఆమె అనంతరం కొంత కాలం ఇంగ్లాండ్‌లో వైద్యురాలిగా పని చేశారు. ఇటీవల స్వస్థలమైన విజయ వాడకు వచ్చారు. గుంటూరు వైద్య కళాశాలలో వైద్య విద్యార్థుల వార్షిక పరీక్షల్లో సౌకర్యవంతంగా కూర్చొని రాసేందుకు ఆధునిక కుర్చీలు, టేబుళ్ల కొనుగోలుకు రూ.10 లక్షల చెక్‌ను ఇటీవల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారికి అందజేశారు. ఈ నగదుతో 330 టేబుళ్లు, కుర్చీలను కొనుగోలు చేశారు. మంగళవారం అవి జీఎంసీకి చేరాయి. వీటిని పరీక్ష హాళ్లల్లో ఏర్పాటు చేయిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

వైద్య విద్యార్థులకు ఏకరూప దుస్తులు

గుంటూరు వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫారం) ప్రవేశపెట్టాలని వైద్యాధికారులు యోచిస్తున్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎంఎన్‌సీ) నిబంధనల ప్రకారం ఫస్ట్ ఎంబీబీఎస్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు ధరించాలనే కోడ్ ఉంది. ఇది పెద్దగా అమలు కావడం లేదు. ప్రతి వైద్య విద్యార్థి తప్పనిసరిగా బూట్లు ధరించాలని, ఐడెంటిటీ కార్డు ధరించాలని నిబంధనలు ఉన్నా ఇవీ అమలు కావడం లేదు. గుంటూరు వైద్య కళాశాలలో మెడిసిన్‌లో 250 సీట్లు అందుబాట్లో ఉన్నాయి. ఫస్ట్ ఇయర్, సెకండియర్, థర్డ్ ఇయర్, ఇలా ఫైనలియర్ వరకు వెయ్యి మందికిపైగా మెడికోలు ఉన్నారు. వీరికి యూనిఫారం లేకపోవడంతో క్యాంపస్‌లో తిరిగే వీరిలో.ఎవరు ఏ ఇయర్ చదువుతున్నారో వైద్య బోధన సిబ్బందికి అర్థం కావడం లేదు. దీంతో ఈ విషయంపై అందిన సూచనలతో ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారీ స్పందించారు. ప్రతి ఇయర్ వైద్య విద్యార్థికి టాప్ (షర్ట్) వరకు లేత రంగులో యూనిఫారం ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన భావిస్తున్నారు. మంగళవారం కొందరు క్లాస్ లీడర్లను పిలిపించి యూనిఫారంపై వారి అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మాత్రం యూనిఫారం వద్దని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై వైద్యాధికారులు త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు.

జీఎంసీ 1977వ బ్యాచ్ రూ.10 లక్షలు..



డైనింగ్ టేబుల్స్

గుంటూరు వైద్య కళాశాల 1977వ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ మాతృ విద్యా సంస్థకు రూ.10 లక్షల విరాళం అందజేశారు. ఇటీవల ఈ బ్యా చ్‌కు చెందిన విజయవాడలో ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ కాలేషావలీ ఈ విరాళాన్ని జీఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారికి అంద జేశా రు. ఈ నగదుతో వైద్య విద్యార్థులు భోజనాలు చేసేందుకు అవసర మైన డైనింగ్ టేబుళ్లను కొనుగోలు చేశారు. ఒక్కొక్క డైనింగ్ టేబు ల్‌పై ఎనిమిది మంది విద్యార్థులు ఆశీనులైన భోజనం చేయవచ్చు. మొత్తం 35 టేబుళ్ల యూనిట్‌లను కొనుగోలు చేశారు. వీటి ద్వారా 280 మంది విద్యార్థులు ఒకేసారి భోజనం చేయవచ్చు. వచ్చే వారంలో వీటిని వైద్య కళాశాలలో ఏర్పాటు చేస్తారు.

విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్‌గా సతీష్



బాధ్యతలు స్వీకరించిన యడ్లపల్లి సతీష్

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వి త్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్‌గా యడ్లపల్లి సతీష్ బాధ్యతలు స్వీకరించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విత్తన విభాగ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను ప్రభుత్వం ఈ పదవిలో నియమించిన విషయం విదితమే. యడ్లపల్లి సతీష్ విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ పదవిలో ఏడాది పాటు కొనసాగే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు లకు అన్ని విధాలా మేలు జరిగేలా చూస్తానని చెప్పారు. సతీష్‌కు పదవి దక్కటం పట్ల ఆచార్య ఎన్ జీ రంగా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్లు, ఇతర అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

పశ్చిమ డెల్టా కాల్వకు 1818 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టా కాల్వకు 1818 క్యూసెక్కుల సాగునీటిని మంగళవారం విడుదల చేసినట్లు నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.9 అడుగుల నీటిమట్టం ఉండగా, దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 46 క్యూసెక్కులు, రేపల్లెకాల్వకు 203 క్యూసెక్కులు, తూర్పుకాల్వకు 140 క్యూసెక్కులు, పశ్చిమ కాల్వకు 122క్యూసెక్కులు, నిజాంపట్నంకాల్వకు 45 క్యూసెక్కులు, కొమ్మమూరుకాల్వకు 653 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు.

ఉల్లిపంటను దోచుకెళ్లారని ఫిర్యాదు

తాడేపల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెనుమాక గ్రామంలో తాను పండించిన పంటను దొంగలు దోచుకెళ్లారని కృష్ణారెడ్డి అనే రైతు మంగళవారం తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంటను రాత్రి బస్తాల్లో నింపి ఉదయాన్నే మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధం చేసుకున్నామని రైతు తెలిపారు. 50 కేజీల ఉల్లిపాయ బస్తాలు 10 టిక్కిలు గుట్టుచప్పుడు కాకుండా రాత్రి ఆటోలో తరలించుకుపోయారని బాధిత రైతు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపాడు. జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. రాజధాని ప్రాంత పంట పొలాల్లో రాత్రిళ్లు మందుబాబులు హల్‌చల్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. గతంలో మోటార్లు దోచుకొని పోయేవారని, అప్పుడప్పుడూ ఒకటీ అర బస్తాల పంటను తీసుకెళ్లేవారని, ఇప్పుడు ఏకంగా ఆటోల్లో తరలించుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్రీడలతో మానసిక ఆరోగ్యం


క్రీడా దినోత్సవంలో పాల్గొన్న చిన్నారులు

మంగళగిరి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): క్రీడా పోటీలతో విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం మురళీకృష్ణ అన్నారు. మంగళగిరి షరాబ్ బజారులోని శ్రీచైతన్య పాఠశాలలో మంగళవారం స్పోర్ట్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ఐ రామారావు, ప్రిన్సిపాల్ కుక్కమళ్ల వాసు, కోఆర్డినేటర్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన సదస్సు


కార్యక్రమంలో మాట్లాడుతున్న విజయ్ ప్రకాష్

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కోఆర్డినేటర్ విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ సేవా పథకం విధివిధానాల గురించి ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రభుత్వ వైద్యులు డాక్టర్ పి.శాంతకుమారి, సీహెచ్‌వో గురుకుమార్, కె.శ్రీనివాసరావు, రమా దేవి, ఆరోగ్యమిత్ర సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

సీఐటీయూ నేత జవహర్‌లాల్


సమావేశంలో మాట్లాడుతున్న

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ రంగ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సీఐటీయూ నేత వీసం జవహర్‌లాల్ డిమాండ్ చేశారు. మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం టీ.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మికుల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022 మార్చి నుంచి ఈ-శ్రమ పోర్టల్ అమలు జరగడంలేదని చెప్పారు. గతంలో ఉన్న సంక్షేమ బోర్డును ప్రభుత్వాలు మారుతున్నా అమలు చేయకపోవడం దారుణమని, ఈ-శ్రమ పోర్టల్‌ను అమలు చేసి, సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ నేతలు రాఘవులు, జానీ బాషా, తదితరులు పాల్గొన్నారు.

దాతల సాయాన్ని సద్వినియోగించుకోవాలి

● మాజీ ఎంపీపీ రాంగోపాల్

కాకుమాను, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): దాతలు విద్యార్థుల విద్యాభివృద్ధికి అందిస్తున్న సహాయ, సహకారాలను విద్యార్థులు వినియోగించుకుని విద్యలో రాణించాలని మాజీ ఎంపీపీ, పూర్వ విద్యార్థి మామిళ్లపల్లి రాంగోపాల్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రముఖ పారిశ్రామికవేత్త కారుమంచి ప్రసాద్‌బాబు అందించిన రూ.లక్ష నగదును ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త నూతి సత్యనారాయణ పాఠశాలలో పౌష్టికాహార నిర్వహణకు కోసం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాంగోపాల్ మాట్లాడుతూ పాఠశాలలో 312 మంది విద్యార్థులకు ప్రతి రోజు పౌష్టికాహారం అందాలన్నదే దాతల లక్ష్యమన్నారు. ప్రధానోపాధ్యాయుడు సత్యం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యలో రాణించి దాతలు అందిస్తున్న సేవలను సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో నల్లమోతు పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా గ్రావెల్ తవ్వకాలు

● ఏఎంఆర్ సంస్థ బిల్లులతో గ్రావెల్ తరలింపు
● చోద్యం చూస్తున్న అధికారులు


లాం కొండపై ఎక్స్‌కవేటర్‌తో గ్రావెల్ తవ్వకాలు

తాడికొండ(లాం), ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): అధికార పార్టీ నేతలు పర్మిషన్లు లేకుండా గ్రావెల్ తవ్వకాలు జరిపి జేబులు నింపుకునే పనిలో ఉన్నారు. తాడికొండ మండలం లాం గ్రామంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రియల్ ఎస్టేట్ రంగం ఊపు అందుకుంది. దీంతో రియల్ వ్యాపారులు భూములు కొనుగోలు చూసి వెంచర్లు వేస్తున్నారు. వెంచర్లు అభివృద్ధి చేయడానికి గ్రావెల్ అవసరం ఎంతో ఉంది. దీంతో అధికార పార్టీ నాయకులు ఇదే అదనుగా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేపట్టారు. గత ప్రభుత్వంలో గ్రావెల్ తవ్వకాలు జరపటానికి ఏఎంఆర్ సంస్థ ద్వారా బిల్లులు కొనుగోలు చేసి గ్రావెల్ తరలించేవారు. ఇప్పుడే ఏఎంఆర్ సంస్థ ద్వారా బిల్లులు తీసుకొని గ్రావెల్‌ను తరలిస్తున్నారు. అయితే గ్రావెల్ తవ్వకాలకు సంబంధించి మైనింగ్, రెవెన్యూ, పంచాయతీ పర్మిషన్లు తీసుకోలేదు. వెంచర్లకు ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్‌ను తరలిస్తున్నారు. ట్రాక్టర్‌కు రూ2200 నుంచి 2,500లు వసూలు చేస్తున్నారు. దూరాన్ని బట్టి రేటు నిర్ణయిస్తున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ, మైనింగ్, పోలీసులు పట్టిం చుకోవటం లేదు. అధికార పార్టీ నేతలు కావటంతో అధికారులు గ్రావెల్ తవ్వకాలు వైపు కన్నెత్తి చూడటం లేదు అనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైన అధికారులు అక్రమ మైనింగ్‌కి అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

ఘనంగా రథసప్తమి వేడుకలు

● విజయకీలాద్రిలో ఇంద్రకసామూహిక ఆదిత్య హృదయ స్తోత్ర పారాయణం
● మంగళశాసనాలు అందించిన త్రిదండి చినజీయర్ స్వామి
● సప్త వాహనాలపై శ్రీలక్ష్మీనరసింహ స్వామి గ్రామోత్సవం


సూర్యప్రభ వాహనంపై ఉన్న స్వామికి హారతి ఇస్తున్న చినజీయర్ స్వామి

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణపరిధిలోని సీతానగరం విజయ కీలాద్రి దివ్యక్షేత్రంలో 8వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేద విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో తొలుత సామూహిక ఆదిత్య హృదయ స్తోత్ర పారాయణం, సూర్యప్రభ వాహన సేవ, ఆరోగ్యాభివృద్ధి కోసం సుదర్శన హోమం, హంసవాహన సేవా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం సాయంత్రం చంద్రప్రభ కల్పవృక్ష వాహన సేవలు వైభవంగా నిర్వహించారు. చినజీయర్ ఆశ్రమ నిర్వాహకులు వెంకటాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు, అనంత స్వామి వేద విద్యార్థులు పాల్గొన్నారు.

సప్త వాహనాలపై నృసింహుని గ్రామోత్సవం

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామి వార్ల దేవస్థానంలో రథసప్తమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీవారు ఉదయం నుంచి సాయంత్రం వరకు వరుసగా సూర్యప్రభ వాహనం, శేష, గరుడ, హనుమంత, కల్పవృక్ష, రాజాధిరాజ, చంద్రప్రభ వాహనాలపై విహరించారు. మధ్యాహ్నం హనుమంత వాహనం అనంతరం స్వామికి చక్రస్నానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుని టెంకాయలు సమర్పించారు. దేవదాయశాఖ సహాయ కమిషనర్, ఆలయ ఈవో అన్నపురెడ్డి రామకోటి రెడ్డి ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



గరుడ, చంద్రప్రభ వాహనాలపై దర్శనమిచ్చిన శ్రీలక్ష్మీనృసింహస్వామి

ఆలపాటి విజయానికి కృషి చేయాలి

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బూర్ల రామాంజనేయులు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాదు విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. అరండల్‌పేట జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ కూటమి నాయకులతో ప్రత్తిపాడు ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ బూత్, క్లస్టర్ ఇన్‌చార్జీలు, స్థానిక నాయకులు కలసి ఆలపాటి విజయానికి కార్యాచరణ రూపొందించాలని అన్నారు. సోమిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకర్గంలోని ఓటర్లని నేరుగా కలిసి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి కూటమి ప్రభుత్వానికి బహుమతిగా అందించాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు వందనాదేవి, కూటమి నాయకులు గింజుపల్లి వెంకటేశ్వర రావు, కల్లూరి శ్రీనివాసరావు, ఇమ్మడి మల్లికా ర్జునరావు, కొత్రపాటి నాగేశ్వరరావు, కార్పొరేటర్లు నూకవరపు బాలాజీ, ఎర్రంశెట్టి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను వ్యతిరేకించాలి

● ప్రజాసంఘాల నాయకులు


బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న వ్యవసాయ, కౌలు రైతుసంఘాల నాయకులు

తాడేపల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను దగా చేసేదిగా ఉందని ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. మంగళవారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరం జాతీయ రహ దారి వద్ద ఏపీ రైతు, వ్యవసాయ, కౌలు రైతు సంఘాల నాయకులు బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎం సూర్యనారాయణ మాట్లా డుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి భారీగా కోతలు విధించారని దీనివల్ల పేదల వలసలు పెరిగే ప్రమాదం ఉందని చెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు భారీగా నిధులు తగ్గించడం అన్యాయమన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలోనూ సబ్సిడీ ఇవ్వడంలోనూ కేంద్రం నిర్లక్ష్యం వహించిందన్నారు. కార్పొరేట్‌లకు ఊడిగం చేసే విధంగా బడ్జెట్ ప్రవేశ పెట్టారన్నారు. ఈ నిరసనల్లో ఏపీ వ్యకాస రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు, రైతుసంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకర్, నేతలు దొంతిరెడ్డి వెంకట రెడ్డి, పల్లె కృష్ణ, అప్పల స్వామి, కాట్రగడ్డ శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కొత్త వ్యాధుల నిర్మూలనలో ఫార్మా కీలకపాత్ర

● డాక్టర్ కే సోమేశ్వరరావు


డాక్టర్ కే సోమేశ్వరరావును సన్మానిస్తున్న వైవీ ఆంజనేయులు

తాడికొండ(లాం), ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కొత్త వ్యాధుల నిర్మూలనకు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను అనుసరించి కొత్త ఔషధాలు కనిపెట్టడంలో ఫార్మసీ రంగమే కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ కే సోమేశ్వరరావు తెలిపారు. లాం చలపతి ఫార్మసీ కళాశాలలో ఫార్మాస్యూటికల్ ఎనాలసిస్ విభాగం 2008 నుంచి నిర్వహిస్తున్న ఫార్మా ఎనలిటికా - ఎనలిటికల్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో భాగంగా అనాకాన్-2025లో బియాండ్ ద బీకర్ గ్రీన్ టూల్స్ ఫర్ ద మోడరన్ ఎనలిస్ట్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్‌కు చెందిన జీవన్ సైంటిఫిక్ టెక్నాలజీ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కే సోమేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమానికి చలపతి విద్యాసంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ ముడిసరుకు తయారీ నుంచి ఆ ఔషధం వినియోగించిన తరువాత సంభవించే మంచి, చెడు ప్రభావాల మీద పరిశోధన జరపాలంటే వివిధ రకాల అనలిటికల్ పరికరాల అవసరం ఉందని తెలిపారు. అందువల్ల ప్రతి విద్యార్థి చదువుకునే సమయంలో వివిధ పరికరాలపై శిక్షణ పొందాలని సూచించారు. ఏదైన అనలిటికల్ పరికరం వినియోగించాలంటే దానికి సంబంధించిన ఎస్‌వోపీల ఆధారంగా వినియోగించాలన్నారు. ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ జాతీయ సదస్సులో గెస్ట్ లెక్చర్లతో పాటు ఈ-పోస్టర్ చాలెంజ్, ఫొటోగ్రఫీ కాంటెస్ట్, ఐక్యూ టెస్ట్ గ్రీన్ అనలైటికల్ క్విజ్, తదితర పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. సదస్సుకు 8 కళాశాలల నుంచి 209 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథిని ఘనంగా సత్కరించారు.

జీయర్ ఆశ్రమంలో మహిళా ఆరోగ్య సదస్సు

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మహిళలలో వస్తున్న క్యాన్సర్ సమస్యలకు అవగాహన కల్పించడం కోసం సీతానగరం జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశ్రమంలో మంగళవారం మహిళా ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చినజీయర్ స్వామిజీ మాట్లాడుతూ స్త్రీలలో గర్భ సంచి క్యాన్సర్ వల్ల కలుగు ప్రమాదాలను ముందుగానే గ్రహించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేఎల్‌యూ, సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజి, విజయ ఇన్‌స్టిట్యూట్, రామకృష్ణ మిషన్ స్కూల్, బాపూజీ విద్యాలయ విద్యార్థినులు పాల్గొన్నారు.

మణిపాల్‌లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం


విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబుకు జ్ఞాపిక అందిస్తున్న డాక్టర్ సుధాకర్

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మణిపాల్ హాస్పిటల్‌లో మంగళవారం క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు, గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం అవగాహన పెంపొందించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చన్నారు. సమాజానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మణిపాల్ యాజమాన్యాన్ని అభినందించారు. మణిపాల్ యూనిట్ హెడ్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా 12 ఏళ్లుగా క్యాన్సర్ స్ర్కీనింగ్ బస్సును ఆంధ్రప్రదేశ్‌లోని పల్లెప్రాంతాల్లో సేవలు అందించేందుకు వినియోగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా 50వేల మందికి పైగా క్యాన్సర్ స్ర్కీనింగ్ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అంకాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలే క్యాన్సర్‌కు కారణం : డాక్టర్ మేరి



క్యాన్సర్ అవగాహనా ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ మేరి యూనిస్

ప్రత్తిపాడు, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రతి రోజు వ్యాయామం, వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడంతో పాటు మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లు ఉండటమే క్యాన్సర్ రావడానికి కారణాలని, వీటికి దూరంగా ఉంటే క్యాన్సర్‌ను వీలైనంత వరకు తగ్గించవచ్చునని గొట్టిపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అధికారి డాక్టర్ మేరి యూనిస్ తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ డేను పురస్కరించుకుని గొట్టిపాడులో ఆశాలు, ఆరోగ్య సిబ్బందితో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో వీలైనంత పోషకాహారం తీసుకోకపోవడం, ఎక్కువ కాలం తల్లిపాలు ఇవ్వక పోవడం వల్ల బెస్ట్ క్యాన్సర్ రావడానికి కారణమన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఈవో కే చల్లమ్మ, ఎంపీహెచ్ఎస్, సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు మద్దతుగా ప్రచారం

పెదనందిపాడు, ఫిబ్రవరి, 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ప్రజా సంఘాలు బలపరిచిన పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు మద్దతుగా మంగళవారం వరగానిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఉద్యోగ, రైతు, కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. మీ అమూల్యమైన ఓటు పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు వేసి ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, గారపాటి రమేష్, గుగ్గిలం సాయిబాబు, నూర్‌బాషా సుభానీ సాహెబ్, కొత్త వెంకటశివ తదితరులు పాల్గొన్నారు.

రంగిశెట్టికి తెలుగువెలుగు సాహితీ పురస్కారం


ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదుగా సాహితీపురస్కారం అందుకుంటున్న రమేష్‌బాబు

దుగ్గిరాల, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : చిలువూరుకు చెందిన కవి, రచయిత డాక్టర్ రంగిశెట్టి రమేష్‌బాబు తెలుగు వెలుగు సాహితీపురస్కారం అందుకున్నారు. సాహిత్యరంగంలో రమేష్‌బాబు అందించిన సేవలకు గానూ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన స్వామి వివేకానందుని జయంతి ఉత్సవాల్లో భాగంగా అవనిగడ్డ శాసన సభ్యుడు మండలి బుద్ధప్రసాద్, తెలుగువెలుగు సంస్థ చైర్మన్ కత్తి వెంకటేశ్వర్లు తదితరుల చేతులమీదుగా తెలుగువెలుగు సాహితీపురస్కారం అందుకున్నారు. ఉత్సవాల్లో రమేష్ బాబు రచించిన గంగాహారతులు, శస్త్రాలు పుస్తకాలను ఆవిష్కరించారు.

అమరావతిని అడ్డుకోవడమే లక్ష్యంగా సాగిన జగన్‌పాలన

● తెనాలి శ్రావణ్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): గడిచిన ఐదేళ్లలో అమరావతి అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ విమర్శించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, మూడు రాజధానుల పేరుతో అమరావతి రాజధాని నిర్మాణ పనులను నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగిపోతుందని అసత్యమైన ప్రచారాలు చేశారని, అమరావతి అడవిని తలపిస్తుందని, శ్మశానం అంటూ కూడా ఇష్టారీతిన మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు, వరదలకు అమరావతి పక్కన ఉన్న విజయవాడ బుడమేరు పొంగింది. ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ నగరాలు మునిగిపోయాయి కానీ అమరావతిలో చిన్న నష్టం కూడా జరగలేదని చెప్పారు. అమరావతి నిర్మాణం జరగకుండా అడ్డుకోవడమే జగన్ లక్ష్యంగా ఐదేళ్ల పాలన కొనసాగిందని, అందుకే ప్రజలు జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పి, కూటమికి 164 సీట్లు ఇచ్చారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాజధాని నిర్మాణానికి ఇప్పటికే 45వేల కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించామన్నారు. వైసీపీ పాలనలో అమరావతి భూముల్లో పెరిగిన పిచ్చి మొక్కలు పీకడానికి, ఐకానిక్ టవర్ల నిర్మాణంలో నిలిచిన నీరు తోడటానికి రూ.36 కోట్లు వృధా ఖర్చు మిగిల్చిన ఘనుడు జగన్మోహన్‌రెడ్డి అని శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాసరావు, శివరామయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో చేనేతకు తీవ్ర అన్యాయం

● ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు

మంగళగిరి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చేనేతకు తీవ్ర అన్యాయం జరిగిందని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు అన్నారు. మంగళగిరిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 8 కోట్ల జనాభాగా ఉన్న చేనేతలకు బడ్జెట్‌లో కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గమన్నారు. జనాభా దామాషా ప్రకారం చూచినా బడ్జెట్‌లో రూ.పదివేల కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. పాలక ప్రభుత్వాలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఆ హామీలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి బడ్జెట్‌లో చేనేతకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గజవల్లి వెంకట కృష్ణారావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు, సహాయ కార్యదర్శి గంజి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటి నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలి

తాడేపల్లి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఫిబ్రవరి 5వ తేదీన మండల గ్రామాల్లో జరుగు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు రైతుసంఘం తాడేపల్లి మండల అధ్యక్షుడు మోదుగుల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మంగళవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని మేకా అమరారెడ్డి భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

యూనియన్ ప్రీమియర్ బ్రాంచ్ ప్రారంభం


యూనియన్ బ్యాంక్ ప్రీమియర్ బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న పంకజ్ ద్వివేది, భాస్కరరావు, జవహర్ తదితరులు

గుంటూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అత్యాధునిక సౌకర్యాలతో ఖాతాదారుల బ్యాంకింగ్ అనుభవం ఆనందమయం చేసేలా నూతన శాఖను బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ్ ద్వివేది మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడీ ద్వివేది మాట్లాడుతూ యర్రబాలెం గ్రామ నివాసితులను యూబీఐ కుటుంబానికి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. వారు మరింత ప్రోత్సహించాలని కోరారు. జోనల్ హెడ్ సీవీఎన్ భాస్కరరావు మాట్లాడుతూ విజయవాడ జోన్‌లో ప్రీమియం బ్రాంచ్ ఇదే మొదటిదని తెలియజేశారు. రీజనల్ హెడ్ ఎస్ జవహర్ మాట్లాడుతూ నూతన బ్రాంచ్‌లో కస్టమర్లు పలు రకాలైన డిపాజిట్ ఉత్పత్తులను ఉపయోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ హెడ్ కే బెనర్జీ, సిబ్బంది, ఖాతాదారులున్నారు.

విజిబుల్ పోలీసింగ్‌తో అదుపులోకి నేరాలు

● లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ రవికుమార్


స్థానికులతో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ రవికుమార్

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు తాడేపల్లిలోని శివారు ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కళ్యాణ్‌రాజుతో కలిసి నులకపేట, ప్రకాష్‌నగర్, డోలాస్ నగర్ ఏరియాలో పలు ప్రాంతాలకు వెళ్లిన అడిషనల్ ఎస్పీ రవికుమార్ స్థానికులతో మాట్లాడుతూ డ్రగ్స్, బహిరంగ మద్యపానం, దొంగతనాలు వంటివాటిని నివారించడానికి విజిబుల్ పోలీసింగ్ ఉపయోగపడుతుందన్నారు. నేర నివారణలో ప్రజలకు చేరువయ్యేందుకు ఈ విజిబుల్ పోలీసింగ్ ఉపయోగపడుతుందని చెప్పారు. నేరాల నివారణతోపాటు స్థానికంగా ఉండే నేరస్తుల సమాచారంతో వారి కదలికలపై నిఘా ఉంటుందన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి చెరువుల పరిశీలన


తాగునీటి చెరువును పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కల్యాణ్‌చక్రవర్తి

పెదనందిపాడు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని నాగులపాడు, పెదనందిపాడు గ్రామాల్లోని తాగునీటి చెరువులను ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కళ్యాణ్‌చక్రవర్తి మంగళవారం పరిశీలించారు. ఆశిష్ట సంస్థ సహకారంతో చెరువులను బాగుచేసేందుకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు చొరవతో తాగునీటి చెరువులకు మరమ్మతులు చేపట్టనున్నట్లు, నాగులపాడులోని ఎస్సీ కాలనీలోని చెరువుకు తొలుత మరమ్మతులు చేపట్టేందుకు అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో మంచినీటిని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేసి నీటిని అందించాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అప్పాపురం పైలెట్‌ప్రాజెక్ట్, వరగానిలోని తాగునీటి పథకాలకు సంబంధించిన కొల్లా వారి చెరువును బాగు చేసేందుకు నివేదికలు తయారుచేసి నిధులు రాగానే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయన వెంట డీఈ రమేష్, ఏఈ రాజేష్, ఈవోపీఆర్డీ వర్ధిని, కార్యదర్శి సీత తదితరులు ఉన్నారు.

గొడవర్రులో ఆర్వో ప్లాంట్ నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం

చేబ్రోలు, ఫిబ్రవరి 4: గొడవర్రులో ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు ఎన్నారై మద్దినేని శ్రీనివాసరావు రూ.10లక్షల విరాళం ప్రకటించినట్లు గ్రామ సర్పంచి బీరం జానకీదేవి మంగళవారం తెలిపారు. సర్పంచ్ జానకీదేవి గొడవర్రు గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అమెరికాలో ఉంటున్న మద్దినేని శ్రీనివాసరావు గ్రామంలో మినరల్ వాటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చారు. మద్దినేని శ్రీనివాసరావు తల్లిదండ్రులు కోటేశ్వరరావు స్వామ్రాజ్యమ్మ పేరుతో గ్రామ అభివృద్ధికి ప్రతి సంవత్సరంలో రూ.5లక్షల వెచ్చించడానికి కూడా ముందుకు వచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న శ్రీనివాసరావుకు సర్పంచి జానకి దేవి కృతజ్ఞతలు తెలిపారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఎత్తిపోతల పథకానికి స్థల పరిశీలన

పెదకాకాని, ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అనమర్లపూడి, తంగెళ్లమూడి గ్రామాల రైతుల సాగునీటి అవసరాలు తీర్చేందుకు అవసరమైన ఎత్తిపోతల పథకం నిర్మాణంకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం అధికారులు స్థల పరిశీలన చేశారు. రెండు గ్రామాల రైతులు సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ దృష్టికి రైతులు వారి సమస్యను తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యను పరిష్కరిస్తానని నరేంద్రకుమార్ అప్పుడు వారికి హామీ ఇచ్చారు. అందుకనుగుణంగానే కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం మైక్రో ఇరిగేషన్ అధికారులు రైతులతో కలిసి ఎత్తిపోతల నిర్మాణంకోసం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

క్షయవ్యాధిపై అవగాహన పెంచుకోవాలి: డాక్టర్ రమాదేవి

తెనాలి రూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): క్షయవ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెనాలి టీబీ యూనిట్ డాక్టర్ రమాదేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని కఠెవరం కాలువకట్ట రోడ్డులోని సీడీపీ కార్యాలయంలో క్షయ వ్యాధిపై స్థానిక నివాసితులకు, ప్రాజెక్ట్ అధికారులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ నిరంతరం దగ్గు, నెమ్ము లక్షణాలు, జ్వరం వంటివి దీర్ఘకాలం కొనసాగుతుంటే తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల్లో టీబీ యూనిట్‌ను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో టీబీ యూనిట్ సూపర్‌వైజర్ డాక్టర్ రవికుమార్, సీడీపీవో ఎం.సునీత, ఐసీడీఎస్ పట్టణ, మండల అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పెసరసాగులో మెలకువలు పాటించాలి

తెనాలి రూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పెసరసాగులో మెలకువలు పాటిస్తే పెట్టుబడి తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు చెప్పారు. మంగళవారం మండలంలోని హాఫ్‌పేటలో ఆయన పర్యటించి సాగులో ఉన్న పెసర పైర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంకట ఏడీఏ ఉషారాణి, ఏవో ప్రేమసాగర్, రమణ, వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

● పొలం పిలుస్తోంది కార్యక్రమం మండలంలోని కోపల్లె, అంగలకుదురు గ్రామాల్లో మంగళవారం నిర్వహించినట్లు ఏవో ప్రేమసాగర్ తెలిపారు.

10న సర్వహితేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

తెనాలి రూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పెదరావూరు సుబ్రహ్మణ్యపురంలోని మహావిద్యాపీఠం అభయహస్త సుబ్రహ్మణ్య క్షేత్రంలో శ్రీలక్ష్మీ గణపతి, బాలంబిక సమేత సర్వహితేశ్వరస్వామి వార్ల నూతన దేవాలయ నిర్మాణానికి ఈ నెల 10న శంకుస్థాపన చేయనున్నట్లు నిర్వాహక సభ్యుడు సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. మంగళవారం దేవాలయ శంకుస్థాపన మహోత్సవ ఆహ్వాన పత్రికలను అభయహస్త సుబ్రహ్మణ్య క్షేత్రంలో ఆవిష్కరించారు. 10న ఉదయం 11 గంటల 12 నిముషాలకు శంకుస్థాపన కార్యక్రమాలు ప్రారంభమవుతాయని భక్తులందరూ విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మీనరసింహమూర్తి, శుభం శర్మ, పాలడుగు లక్ష్మీనారాయణ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

7న హైదరాబాద్‌లో లక్ష డప్పుల కార్యక్రమం

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి తరలి రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొండమూది బోసుబాబు కోరారు. మారీసుపేటలో మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు చెప్పేందుకు ప్రతి గ్రామం నుంచి పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు. మేకల సురేష్, సద్గుణరావు, చిన్ని, వందనరాజు, సురేష్, శరత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్లు సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి: మోసిగంటి

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 4: క్రైస్తవ పాస్టర్లు సైబర్ నేరగాళ్ల వలకు చిక్కి నష్టపోతున్నారని జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి మంగళవారం తెలిపారు. క్రైస్తవ పాస్టర్లను వాట్సాప్ గ్రూపులో చేర్చి సైబర్ లింకులు పంపి వలలు విసురుతున్నారని తెలిపారు. బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారని అలాగే డబ్బులు పంపుతామని యూపీఐ ఐడీలు సేకరించి ఖాతాల్లో ఉన్న నగదు దోచేస్తున్నారని తెలిపారు. ఇలాంటి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కకుండా క్రైస్తవ పాస్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవేళ సైబర్ మోసాలకు గురైతే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

నిరుపయోగంగా పోలీస్ అవుట్ పోస్టులు

● అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారిన వైనం
● ఐదేళ్లు సిబ్బంది కేటాయింపులు నిల్
● అధికారులు దృష్టిసారించాలని పలువురి డిమాండ్



మారీసుపేట రెండు గేట్ల మధ్యఉన్న పోలీసు అవుట్ పోస్టు

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు ఏర్పాటుచేసిన పోలీస్ అవుట్ పోస్టులు నిరుపయోగంగా మారాయి. నిత్య వేలాదిమంది వాహనాలతో రాకపోకలు చేసే తెనాలిలో ట్రాఫిక్ సమస్యలు నిత్యం వెంటాడుతూ ఉంటాయి. ప్రధానంగా కూరగాయల మార్కెట్ సెంటర్, ప్రభుత్వ వైద్యశాల, వ్యవసాయ మార్కెట్ అందులోనే ఏడీఏ కార్యాలయం, అదే ప్రాంగణంలో ఆర్‌టీవో లైసెన్స్ రెన్యూవల్స్, వివిధ విద్యాసంస్థలు వంటివాటికి ప్రతిరోజు వేలల్లో గ్రామాల నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. అందుకు అనుగుణంగా రోడ్లు లేకపోవడంతో వచ్చిపోయే వాహనాలు కూడా ఒక క్రమపద్ధతిలో రాకపోవడంతో ట్రాఫిక్ సమస్య జఠిలంగా ఉండేది. ఆ సమస్యను గుర్తించిన పోలీసు ఉన్నతాధికారులు పోలీసు అవుట్‌పోస్టులను ఏర్పాటుచేసి సిబ్బందిని కేటాయించి వారిద్వారా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ట్రాఫిక్ సమస్యలు జఠిలం కాకుండా పరిష్కరించేందుకు దృష్టిపెట్టారు. ఈ పోస్టుల వద్ద పోలీసులు అందుబాటులో ఉంటే చాలావరకు ప్రజల సమస్యలకు పరిష్కారం లభించేది. వీటి సేవలు కొన్నాళ్లు సజావుగానే కొనసాగాయి. అయితే గత వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించింది. ముఖ్యంగా పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసింది. శాంతి భద్రతల పరిరక్షణకు, ట్రాఫిక్ నియంత్రణకు 13సంవత్సరాల క్రితం మార్కెట్ సెంటర్, మారీసుపేట రెండు గేట్ల మధ్య, చెంచుపేట జేఎంజే కళాశాల వద్ద ఏర్పాటు చేశారు. అవి నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి. గతంలో మార్కెట్ సెంటర్‌లో ఒకే ప్రాంతంలో ఐదు షాపులలో వరుసగా చోరీలు జరిగాయి. పోలీసు అవుట్ పోస్టు వినియోగంలో ఉండి అక్కడ సిబ్బంది అప్రమత్తంగా ఉంటే ఈ చోరీలను నియంత్రించేవారని అప్పట్లో పలువురు అనుకున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు సమస్యలపై దృష్టి పెట్టి పోలీసు అవుట్ పోస్టులకు సిబ్బందిని కేటాయించి అందుబాటులోకి తీసుకురావాలని పలు ప్రజా సంఘ నాయకులు కోరుతున్నారు.



తెనాలి మార్కెట్ సెంటర్‌లో మూసివేసిన పోలీసు అవుట్ పోస్టు

ఘనంగా రథసప్తమి పూజలు



సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న స్వామి వారు

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఆలయాలలో మంగళవారం రథసప్తమి పూజలు ఘనంగా నిర్వహించారు. వైకుంఠపురంలో శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించిన సూర్యరథంపై ఊరేగించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు సత్యనారాయణ గౌతమ మాట్లాడుతూ, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడంతో ఉత్తరాయణ కాలం ప్రారంభం అవుతుందని ఇందుకు రథసప్తమి కూడా ఒక సూచిక అని చెప్పారు. ఏడు జిల్లేడు ఆకులతో స్నానం ఆచరించిన వారికి పాపాలు, వ్యాధులు నశిస్తాయని చెప్పారు. సూర్యుని ఆరాధించిన వారికి ఆయన అనుగ్రహంతో ఆరోగ్యం, సంపద సమకూరుతుందన్నారు. ఈవో అనుపమ, అర్చకులు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ సాయిబాబు, సభ్యులు పాల్గొన్నారు. బాలాజీరావుపేట ఆలయంలో దుర్భా హరిబాబు శాస్త్రి ఆధ్వర్యంలో సూర్య యంత్రం వేసి పూజలు చేశారు.

అప్పలస్వామి ఆలయంలో హోమాలు

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మారీసుపేట అప్పలస్వామి ఆలయంలో రథసప్తమిని ఘనంగా నిర్వహించారు. లక్ష్మీగణపతి, మహాలక్ష్మి, నవగ్రహాలకు అరుణ హోమం నిర్వహించారు. విష్ణుబొట్ల ఆంజనేయ శాస్త్రి పర్యవేక్షణలో అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ హోమం చేశారు. ధర్మకర్తలు శివానందకుమార్, నారాయణస్వామి, శివాంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● తెనాలి అర్బన్: క్రీడాభారతి సంస్థ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. వాసవీ ఆలయంలో మంగళవారం బాల బాలికలకు సూర్య నమస్కారాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సరస్వతీ శిశుమందిర్, ప్రశాంతి స్కూల్, ఏబీసీ స్కూల్, కెఎస్ఎం స్కూల్ విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. మల్లికార్జునశర్మ, మారుతీరామ్, పవన్‌కుమార్, మోహనరావు, శివశంకర్ పాల్గొన్నారు. షరాఫ్ బజారులోని భద్రావతి సమేత భావనరుషి స్వామి వారిని రథసప్తమి పురస్కరించుకుని సూర్యప్రభ వాహనంపై ఊరేగించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు పెద్దశ్రేష్ఠులు పర్యవేక్షించారు. సహస్ర దివిటీలు, వసంతోత్సవం ఘనంగా నిర్వహించి కీలుగుర్రం వాహన సేవలు నిర్వహించారు.



సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్నస్వామి వారు

నాణ్యతా ప్రమాణాలతో రోడ్లను నిర్మించాలి: కమిషనర్



అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్ శేషన్న, ఏఈ సునీల్ కుమార్ తదితరులు

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా నిర్మిస్తున్న డ్రెయిన్లు, రోడ్లను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపు నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అన్నారు. మంగవారం స్థానిక యడ్లలింగయ్య కాలనీలో చేపట్టిన సైడు కాలువలు, రోడ్ల విస్తరణ పనుల వివరాలను సంబంధిత అధికారులను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు నిర్ణీత సమయంలోపు నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తిచేయాలని ఎక్కడా అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదన్నారు. నిబంధలను ప్రకారం నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి సహకరించండి

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 04 (ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అన్నారు. మంగవారం స్థానిక గంగానమ్మపేటలోని చుండూరి వారి సత్రంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న వ్యాపార సంస్థల యజమానులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలతో పట్టణంలో అభివృద్ధి పనులను చేపట్టామని అందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా డ్రెయిన్‌లను ఆక్రమించవద్దని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. గంగానమ్మపేటను సుందరంగా తీర్చిదిద్దుదామని అందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏసీపీ శివన్నారాయణ, మున్సిపల్ ఇంజనీర్ ఆకుల శ్రీనివాసరావు, డీఈ శ్రీనివాసులు, మున్సిపల్ సిబ్బంది, వ్యాపార సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

జొన్న, మొక్కజొన్న పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు

కొల్లిపర, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): రైతులు సాగుచేస్తున్న జొన్న, మొక్కజొన్న పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిరిపురం, కొల్లిపర పంట పొలాల్లో వ్యవసాయాధికారులు ఈ క్రాప్ నమోదుతోపాటు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. జొన్న, మొక్కజొన్నల పంటలను పరిశీలించి కత్తెర, కాండం తొలుచు పురుగు కనిపించడంతో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి వెంకట్రావు, వ్యవసాయ విస్తరణాధికారులు మురళి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మినుము, పెసర పైరులో తెగుళ్ల నివారణ చేపట్టాలి: ఏవో

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 4: అపరాల పంటలైన మినుము, పెసర పైరులో తెగుళ్ల నివారించే చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డేగల వెంకట్రామయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ములుకుదురులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రబీలో సాగుతున్న మినుము, పెసర, మొక్కజొన్న పైర్లను పరిశీలించారు. అనంతరం రైతులకు మినుము పైరును ఆశించే పల్లాకు తెగులు, బూడిద తెగులు నివారణ చర్యలను సూచించారు. పల్లాకు తెగులు తట్టుకునే విత్తనాలను సాగు చేసుకోవాలన్నారు. మొక్కజొన్నలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలన్నారు. రసాయన ఎరువుల వల్ల ఆకు ఎండు తెగులుతో పాటు భూసారం తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. రైతులు పోషకాలు అందించే ఇతర ఎరువులను వినియోగించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణపై బాలికలకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శారద

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక కొత్తపేటలోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరోగ్య పరిరక్షణపై డాక్టర్ శారద అవగాహన కల్పించారు. డాక్టర్ శారద సర్వీస్ సొసైటీ అధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ డే పురస్కరించుకుని బాలికల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వ్యాధులు రావడానికి కారణాలు, ముందే తెలుసుకునేలా లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించారు. హెచ్ఎం రాజ్యలక్ష్మి, కనపర్తి బెన్‌హర్, నారాయణ, ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యప్రకాశరావు

పెన్షనర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తోడ్పాటు

● టీడీపీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని పట్టణ టీడీపీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ చెప్పారు. పెన్షనర్స్ సంఘ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు మద్దతుగా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గుంటూరు, కృష్ణా శాసన మండలి గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో పోటీచేస్తున్న కూటమి పార్టీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయానికి సహకారం అందించాలని కోరారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, పెన్షనర్ల శ్రేయస్సుకు ఆయన కృషి చేస్తారని చెప్పారు. ఈ నెల 27న జరగనున్న ఎన్నికల్లో ఆలపాటికి ఓటు వేయాలని సూచించారు. పెన్షనర్స్ సంఘ అధ్యక్షుడు రామకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాశరావు, హృదయరాజు, ప్రసాద్, సత్యసాగర్ ప్రసంగించారు.

కీటకజనిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

● అసిస్టెంట్ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కీటకజనిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ మలేరియా అధికారి చరసాని ప్రభాకరరెడ్డి అన్నారు. స్థానిక పద్మశాలిపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే సందర్భంగా సమీక్షా సమావేశాన్ని అసిస్టెంట్ మలేరియా అధికారి చరసాని ప్రభాకరరెడ్డి ఆశా కార్యకర్తలతో నిర్వహించి కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించాలని దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించాలని సూచించారు. ఈ నెల 10వ తేదీన నులిపురుగుల నివారణ మాత్రలను ప్రతి ఒక్కరికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సుల్తానాబాదులోని పట్టణ ఆరోగ్య ఆశా డే సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. కేంద్రంలో పట్టణంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రాల వైద్యధికారులు డాక్టర్ ఉరబండి మహిత, దివి కిషోర్ కుమార్, సబ్‌యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ విజిటర్స్ పాగోలు వెంకటేశ్వరమ్మ, చింతల ప్రసన్న, పుష్పలత, హెల్త్ అసిస్టెంట్ షేక్ నవీద్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్, డీవీసీ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ నాయకులు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై సమీక్ష

పొన్నూరు టౌన్, ఫిబ్రవరి 4: కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మంగళవారం మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పొన్నూరు టీడీపీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో పరిశీలకులుగా దేవినేని ఉమా పొన్నూరు విచ్చేశారు. స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అందుబాటులో లేని కారణంగా స్థానిక నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పట్టణ మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో ఎన్నికపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ వచ్చిన తరువాత ఎన్నికల విషయం చర్చించాలంటూ చెప్పారు. అనంతరం టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్, మాజీ మంత్రి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి చిత్రపటాలకు దేవినేని ఉమామహేశ్వరరావు టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పొన్నూరు పట్టణ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చక్రాయపాలెంలో సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి

సచివాలయ సిబ్బంది నిబంధనలను పాటించాలి

● ఎంపీడీవో విజయలక్ష్మి

కొల్లిపర, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చక్రాయపాలెం సచివాలయాన్ని ఆమె తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి సచివాలయం సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది ప్రజల నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని లేకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

పంచముఖి వారాహి ఆలయంలో ప్రత్యేక పూజలు



మహచండీ హోమం నిర్వహిస్తున్న హర్షిత్ మహరాజ్

కొల్లిపర, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కొల్లిపరలో పంచముఖి వారాహీ విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని రెండురోజులుగా ఆలయ ప్రాంగణం అర్చకుల హోమాలతో, వేద మంత్రోచ్ఛరణలతో మార్మోగింది. మంగళవారం హర్షిత్ మహరాజ్ ఆధ్వర్యంలో పండితులు కార్తీక్‌శర్మ, సాయిశర్మలు గణపతి, నవగ్రహ పూజలు చేయడంతో పాటు రుద్ర హోమం, మహచండీ హోమం, వారాహీ హోమం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

వాలీబాల్ పోటీల విజేతలు వేజెండ్ల విద్యార్థులు

చేబ్రోలు, ఫిబ్రవరి 4: విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన రాష్ట్రస్థాయి బాలోత్సవం కార్యక్రమంలో భాగంగా జరిగిన వాలీబాల్ పోటీలలో వేజెండ్ల విద్యార్థులు జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నెల 1వ తేదీ వరకు వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో వాలీబాల్ అండర్ 14 బాలిక విభాగంలో ప్రథమ స్థానం, బాలుర విభాగంలో అండర్ 17 జట్టు ద్వితీయ స్థానం సాధించింది. విజేతలుగా నిలిచిన వేజెండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.విజయశ్రీ, పీఈటీ టి.వెంకటేశ్వరరావు, జే చంద్రశేఖరరావు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు, గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఇన్‌చార్జి వీసీ గంగాధరరావు

ఏఎన్‌యూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు అభినందనలు

పెదకాకాని, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గణతంత్ర దినోత్సవ పెరేడ్‌లో పాల్గొని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు పొందటం విశ్వవిద్యాలయానికి గర్వకారణం అని ఇన్‌చార్జి వీసీ ఆచార్య కే. గంగాధరరావు అన్నారు. విశ్వవిద్యాలయం నుంచి గణతంత్ర పెరేడ్‌కు వెళ్లిన ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కళాశాల విద్యార్థి ఎం.శిరీష, హిందూ కళాశాల విద్యార్థి సీహెచ్ రిత్విక్ బాబులను మంగళవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య వీ.దివ్య తేజోమూర్తి, రెక్టార్ ఆచార్య కే.రత్నషీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, ఓఎస్‌డీ ఆచార్య ఆర్వీఎస్ఎస్ఎన్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆచార్య కేవీ నిరూపమ విద్యార్థులను అభినందించారు.

ఫొటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఎన్నిక

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పట్టణ ఫొటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఎన్నిక మంగళవారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా సుద్దపల్లి సాంబశివరావు, కార్యదర్శిగా మణికాంత్, కోశాధికారిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా గౌతమ్, సంయుక్త కార్యదర్శి దీపక్ సాయి, రవిచంద్రలను ఎన్నుకున్నారు. కె.రవికుమార్, ధరణికోట శ్రీనివాసరావు పర్యవేక్షించారు.